
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 27, డిసెంబర్ 2024 16 పేజీలు

## రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

మొదటి విడత సంక్రాంతి కానుకగా4.50 లక్షల ఇండ్లు

రాష్ట్రంలో 85 లక్షల అర్జీలు

ప్రతి పేదోడుకి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

2వ పేజీలో...

# పేట కాంగ్రెస్‌లో.. రచ్చ.. రచ్చ..




## పొంగులేటి-తుమ్మల గ్రూపులుగా విడిపోయిన క్యాడర్

ఎన్నాళ్ళగానో లోలోపల నలుగుతున్న మనస్పర్ధలు

- గురువారం మంత్రి పర్యటనతో బట్టబయలు
- నియోజకవర్గంలో ఇకనుంచీ రోజూ కమ్మటి వార్తలే
- ఎంఎల్ఏ నియంతపాలన అంటూ ఆరోపణలు
- తుమ్మల వర్గీయులదే అహంకారమంటూ
- మరోవైపు ఖండన
- ఢిల్లీకి చేరనున్న పంచాయితీ

2వ పేజీలో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఒక ఒరలో రెండు కత్తులు ఎప్పుడూ ఇమడవు. బుర్రలో కాస్త రాజకీయ పరిజ్ఞానపు గుజ్జున్న ఎవ్వరికైనా ఈ సామెతేమీ కొత్తకాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మర్నాటినుంచే అశ్వారావుపేట నియోజకవర్గంలో పొంగులేటి-తుమ్మల అభిమానులు విడివిడిగా జట్టు కట్టడం మొదలయింది. పరిస్థితుల ప్రభావంచేత తుమ్మల వర్గీయులంతా ఆయనతోపాటే కాంగ్రెస్‌కి పనిచేయక తప్పింది కాదు. ఆనాడు అంతకన్నా మరోగత్యంతరమే లేదాయె. ఎంఎల్ఏ జారె ఆదినారాయణేమో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనిషి. దీంతో ఆధిపత్యపోరు లోలోపల తొలినాటినుంచీ సలసలకాగుతున్నది.

జారె విజయంలో తమపాత్రే ప్రధానమనే వాదనను తుమ్మల అనుచరగణం అక్కడక్కడ అడపాదడపా బయట వదులడం ఆరంభమైంది. మొదటినుంచీ కాంగ్రెస్‌ని అంటిపెట్టుకుని ఉన్నవాళ్ళు కొందరు..వీరితోపాటు పొంగులేటి వీరాభిమానులు ఈ వాదనను జీర్ణించుకోలేకపోతూ వస్తున్నారు. మీ గొప్పేటంటే మీ గొప్పేంటంటూ ఇరు వర్గాలుగా విడిపోయిన క్యాడర్ అంతర్యుద్ధాన్ని సాగిస్తున్నది. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు. మొదటి ఎపిసోడ్‌ని పార్లమెంట్ ఎన్నికల ముందు సాగిన సంఘటనతో మొదలెట్టొచ్చు. నియోజకవర్గంలో పొంగులేటి ప్రధాన అనుచరులొకరి మీద దమ్మపేట మండల నాయకులు కొందరు కత్తికట్టారు. ఎంఎల్ఏగా గెలిచింది జారె ఆదినారాయణా లేక ఆ అశ్వారావుపేట వ్యక్తా అనే ఎజెండాతో కాంగ్రెస్ వారినందరినీ ఓ చోటకు పిలిచి, ఇదే అంశంమీద తాడోపేడో తేల్చుకోవాలని చూశారు. ఐతే అనుకోకుండా సీన్

# డైట్‌కు..మహర్దశ


-మంత్రి తుమ్మల కృషితో విద్యార్థులకు ఉపయోగం

-8.62కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నేడు మంత్రి తుమ్మల శంకుస్థాపన

**ఖమ్మం, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహర్ధశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ హోదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






2లో..

# కమ్యూనిస్టుల పురోగమనమే.. దేశానికి రక్ష

## శతజయంతి సభలో కూనంనేని

ఖమ్మం, 26 డిసెంబర్: ప్రభాతవార్త : కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్షఅని యావద్దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగు తుందని పురోగమనం తప్పదని భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.. ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు తెలిపారు. ఎ99 ఏళ్ళ కమ్యూనిస్టుపార్టీ సుదీర్ఘచిరత్రలో అనేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, త్యాగలున్నాయని కార్మిక, కర్ష క హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సి.పి.ఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూ నిస్టుపార్టీ శతవంత సంవత్సరలోకి అడుగిడుతున్న సందర్భంగా గురువారం సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

- కమ్యూనిస్టుల త్యాగాలతో పునీతమైన తెలంగాణ
- సి.పి.ఐ పోరాటాలు సువర్ణాక్షర లిఖితం
- ఎర్రజెండాల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం
- విచ్ఛిన్నకర శక్తి ఆర్.ఎస్.ఎస్.తో దేశాని పొంచివున్న ప్రమాదం



9లో..

# డైట్‌కు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి..)

కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990-91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది.

1991లో, టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవనాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది. 2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ. డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి అంటే మొత్తం 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతూ ఉన్నారు. తరువాత జరిగిన మార్పులలో 2014-15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు. ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది. ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్త్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి. కొత్త కోర్సులతో కొంత ఉపాధి ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఈతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు, ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు. కల్పించనున్న సౌకర్యాలివే... డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్-1, కంప్యూటర్ రూమ్-1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు -2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ -1, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్-1, ప్రహరీగోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. నేడు మంత్రి తుమ్మల కృషి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే 8.62కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా... వివిధ రకాల పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సిద్ధం చేయగా.. నేడు ఆ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.




# పేట కాంగ్రెస్‌లో రచ్చ.. రచ్చ..

(మొదటి పేజీ తరువాయి..)

ఐతే అనుకోకుండా సీన్ రివర్స్ అయింది. "అశ్వారావుపేట లీడర్ సంగతి తరువాతగానీ..ముందు దమ్మపేటలోని ఓ సరికొత్త కాంగ్రెస్ అవతారం సంగతేంటని" పాత కాంగ్రెస్‌లోని సీనియర్లు తిరగబడే సరికి అంత కష్టపడి ఏర్పాటుచేసిన సమావేశం కాస్తా అర్ధాంతరంగా ముగిసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తరువాత రెండవ ప్రధాన ఘట్టాన్ని గమనిస్తే "వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ ఎన్నిక". దీన్ని తుమ్మల వర్గం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. కొయ్యల అచ్యుతరావుకి ఇస్తానని ఎంఎల్ఏ ఆదినారాయణ తమకు మాటిచ్చారని, దాన్ని అమలు చేయాలని ఈ గ్రూపులోని పెద్దలు నేరుగా పత్రికల్లోనే డిమాండ్ చేశారు. కానీ ఆదినారాయణ మాత్రం శ్రీను శ్రీమతికే టిక్కుపెట్టి సాధించుకున్నారు. ఈ సాధనకోసం ఆయన పడ్డ పాట్లు అంతాఇంతా కాదని ఓ సీనియర్ ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. దీంతో తుమ్మల వర్గం ఇక సహించలేని స్థితికి చేరుకుంది. అవకాశం కోసం ఎదురు చూస్తున్న వీళ్ళు శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను వేదికగా చేసుకుని తమ అసమ్మతిని బహిర్గతం చేశారు. పర్యటన ముందురోజున అంటే బుధవారం సాయంత్రం దమ్మపేట సహకార సంఘ అధ్యక్షులు ఎలిన రాఘవరావు పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో పొంగులేటి పర్యటనను బహిష్కరించాలంటూ ప్రచారం జరిగింది. దీనిపై ప్రభాతవార్త ఆయనతో మాట్లాడింది. ఐతే ఆయన ఏమన్నారంటే తత్తిమా ప్రోగ్రాల సంగతి మాకు అవసరం లేదు. గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవానికి మాత్రం తుమ్మలను ఆహ్వానించితీరాలని, లేకపోతే తాము మొత్తం కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని ఆయన తెల్చిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఎంఎల్ఏ జారె ఆదినారాయణ నియంతృత్వ పోకడలు పోతున్నారని, తామంతా కష్టపడి గెలిపిస్తే ఈవిధంగా ప్రవర్తించడం సమంజసంగా లేదంటూ రాఘవరావు అసహనాన్ని వ్యక్తం చేశారు. తీరా అంతపనీ జరిగింది. ఈ తుమ్మల వర్గీయుల డిమాండ్‌ని పట్టించుకోలేదు. యదావిధిగా గ్రామ పంచాయతీ భవనాల ఓపెనింగ్‌లు జరిగిపోయాయి. ఈ పర్యవసానంతో వీళ్లలో అసహనం కట్టలు తెంచుకుంది. ఇక తమను పట్టించుకోరని అర్థమైందో ఏమో కొందరు ప్రముఖులు ప్రభాతవార్తకు ఫోన్‌చేసి పేట కాంగ్రెస్‌లో అసమ్మతి గురించి "వార్త టాప్‌లేపాలి" అంటూ కోరడం జరిగింది. పనిలోపనిగా ఎంఎల్ఏ మీద దుమ్మెత్తిపోశారు. కాగా వీరి ఆరోపణలను అనేకమంది కాంగ్రెస్ వాదులు తీవ్రంగా ఖండించారు.

### ఎంఎల్ఏ వ్యక్తిత్వాన్ని కించపరిస్తే సహించం

ఎంఎల్ఏ ఆదినారాయణకు అనుకూలంగా పెద్దఎత్తున కాంగ్రెస్ క్యాడర్ బాసటగా నిలుస్తున్నది. ఆయన చిత్తశుద్ధిని శంకించరాదని, నియోజకవర్గ ప్రజలంతా ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని ఇక్కడ పెట్టుకుని బయటినుంచి వచ్చే కొందరు తమ స్థాయి మరచి ప్రజాహిత పనుల పరిశీలన అంటూ హడావిడి చేస్తున్నారని, జారెకు సముద్రమంత సహనం ఉంది కాబట్టి సరిపోతున్నదని, అదే మరొకళ్ళయితే "ఇక్కడ నేను ఎంఎల్ఏ ని ఉండగా మీరెవరో వచ్చి పెత్తనం ఎలా చేస్తారు.,ఇంకెప్పుడూ ఇలా చేయొద్దని నేరుగా ముఖంమీదనే చెప్పేవారు" దీన్ని మీరు మరచిపోరాదు అంటూ ఈ వర్గంలోని ప్రముఖులు కొందరు సలహా ఇస్తున్నారు. రాజకీయాల్లో పాతనీరు పోయి కొత్తనీరు రావడం సహజమని, మేమేదో దైవాంశసంభూతులమని భ్రమిస్తూ ఓ వందేళ్ళు తమదే పెత్తనమనేలా ప్రవర్తిస్తే" భంగపాటు తప్పదని సున్నితంగా హెచ్చరిస్తున్నారు. నిజానికి జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయాన్ని ఉదయం పూట ఒక్కసారి చూస్తే ఆయన గొప్పతనమేంటో తెలుస్తుందని, ఎంతమంది ఆరోగ్యాలకోసం ఆయన నిరంతరం పాటుపడుతున్నారో మనసుతో చూడాలని, నియోజకవర్గ వ్యాప్తంగా అనుక్షణం ప్రజలకోసం పాటుపడుతున్నారని, అలాంటి గొప్పవ్యక్తిని పట్టుకుని "నియంత" అని మీరు ఎలా అనగలుగుతున్నారని ఈ గ్రూప్ ప్రశ్నిస్తున్నది. నిజంగా నియంతే అయి ఉంటే పరిస్థితులు ఇక్కడిదాకా వచ్చేవేకావని, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతీ అంశాన్నీ ఆలిండియా కాంగ్రెస్ కమిటీకి నివేదిస్తామని మరో ప్రముఖుడు చెప్పారు. ఏది ఏమైనా రచ్చరంబోలా అవ్వబోతున్నది.

# రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

**దమ్మపేట రూరల్, డిశంబర్ 26, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ 20 లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో పాటుగా ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు లు మండలంలో గురువారం పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు గావించారు. ముందుగా నాచారం, గున్నేపల్లి పంచాయితీలలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయితీ భవనాలను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 5 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులకు శంఖుస్థాపన చేశారు. నమూనా భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 85 లక్షల మంది దరఖాస్తు చేశారని తెలిపారు. అర్హులైన వారిని గుర్తించడం కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ద్వారా గుర్తించి షుమారుగా 45 లక్షల మందిని స్థానికంగా అధికారులు చేసిన సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని అన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నేటి తెలంగాణ కు షుమారుగా 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాలు చేసిన ఘనత ఏదైనా ఉంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే తప్ప మరొకటి కాదన్నారు. కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలకులు తమ పార్టీ చొక్కాలు ధరించిన వారికే ఇండ్లు కేటాయించారని, ఇందిరమ్మ రాజ్యంలో అలా ఉండబోదని , అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. నాటి మన కాంగ్రెస్ రికార్డును తిరగరాసే విధంగా మన ప్రత్యేక రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యాన్ని



రేవంత్ క్యాబినేట్ మంత్రివర్గంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు.

**సంక్రాంతి కానుకగా4.50 లక్షల ఇండ్లు :**

మొదటి విడతలో భాగంగా అర్హులైన నిరుపేదలకు 5లక్షల రూపాయల ఆర్ధిక సహాయంతో పాటుగా 400 చదరపు అడుగులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. లబ్ధిదారుడికి ఇష్టమైన విధంగానే తన సొంతింటిని నిర్మాణం చేసుకోవచ్చని, ప్రభుత్వ డిజైన్ మాదిరిగానే కట్టాలనే నిబంధనలు ఏమీ లేవన్నారు. ఒక బాత్‌రూమ్, ఒక వంట గది మాత్రం తప్పకుండా ఉండాలని సూచించారు. విడుదల చేసిన 5లక్షల రూపాయలను నాలుగు దశలుగా పౌండేషన్ పూర్తి కాగానే 1లక్ష, కిటికీ లెవల్‌కు గోడలు నిర్మించగానే 1.25 లక్షలు,స్లాబు పూర్తికాగానే 1.75 లక్షలు అందిస్తామని, బాత్‌రూమ్ మరియు కూడా పూర్తికాగానే మిగతా 1లక్ష రూపాయలు అందించి మొత్తంగా 5లక్షల రూపాయలు అందిస్తామని తెలిపారు.

**పింక్ చొక్కా ఉంటేనే :**

ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు అందించకుండా , ఎవరైతే పింక్ చొక్కా వేసుకుంటారో వారికే ఇస్తామని బహిర్గతంగా చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించడమే ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరుపేదలకు పార్టీలు, వర్గాలతో పనేమిటని, పేదోడి చిరకాల కోరికగా మిగిలిన గూడు అందించగలిగిన నాడు నిజమైన ఇందిరమ్మ రాజ్య స్థాపన జరిగినట్లే అన్నారు. మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా అందిస్తానని తెలిపారు. లబ్ధిదారుడు ఇంటిని తీసుకున్నాక కాంగ్రెస్‌కు ఓటు వేయాలనే నిబద్ధత కూడా లేదన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు తప్పని సరి :**

ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అదే విదంగా గిరిజన ఏజెన్సీ ప్రాంతమైన అశ్వారావుపేట నియోజకవర్గానికి మాత్రం శాసనసభ్యులు జారే ఆదినారాయణ కోరిక మేరకు అధనంగా మరికొన్ని ఇండ్లను అందించే దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని మండలాల్లో, మారుమూల ప్రాంతాలల్లో అనేకమార్లు స్వయంగా తిరిగిన నాకు పేదోడి కష్టాలు తెలుసున్నారు.రాబోయే నాలుగు సంవత్సరాల పాటు నిరంతరం అందిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం ఇచ్చే ఇండ్లకు ఏ ఒక్కరి రికమండైషన్ తో పనిలేదు, నేరుగా లబ్ధిదారుడు అధికారులను కలవచ్చని తెలిపారు. అర్హత ఒక్కటే ప్రమాణికంగా తీసుకొని ఇందిరమ్మ ఇంటిని దగ్గరకు చేర్చడమే ఈ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు.

**పాత్రికేయులలో కూడా పేదవారున్నారు.**

విలేకరులలో కూడా నిరుపేదలున్నారని, నిజమైన అర్హత కలిగిన వారికి నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు.పైకి తెల్లచొక్కా ఉన్నా వారి వ్యక్తి గత జీవితం ఎంతదుర్భరంగా ఉంటుందో, ఇంటిదగ్గర నా చెల్లెమ్మలు ఎంత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసునన్నారు. అర్హత ఉంటే వారికి కూడా మొదటి విడతలోనే ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి పేదవాడి దగ్గరకు వెళ్ళి ఇంటి నిర్మాణ క్రమానికి సహాయం చేయాలే తప్ప, లబ్ధిదారుడిపై పెత్తనం చెలాయిస్తూ, రాజకీయ నాయకుల పేర్లతో బెదిరింపులకు పాల్పడవద్దని హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యమంటేనే పేదోడి రాజ్యంగా నిలిచిపోవాలన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ వేణుగోపాల్, ఇన్‌చార్జి ఆర్డీవో కాశయ్య,ఎయంసి చైర్మన్ వాసం రాణి,స్థానిక కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, యరగొర్ల రాధాకృష్ణ, చామర్తి గోపిశాస్త్రి, వర్సతనేని ప్రసాద్, సాయిల నర్సింహారావు,చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, రావు పండుబాబు, గుర్రం మల్లేశ్వరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, చీకటి శ్రీనివాసరావు, ఆదినారాయణ, బాబూరావు,పాపారావు, రొయ్యల కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం

### - ఆధునిక భారతదేశ నిర్మాణంలో సీపీఐ కీలకపాత్ర
### - త్యాగాలతో పునీతమైన చరిత్ర సీపీఐది
### - పాల్వంచలో ఘనంగా సీపీఐ శతవసంతాల వార్షికోత్సవం






పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

వందేళ్ళగా జనం గుండెల్లో సిపిఐది మహున్నత స్థానం అని, ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. సిపిఐ శతవసంతాల వార్షికోత్స వాన్ని పాల్వంచలో గురువారం ఘనంగా నిర్వహించారు. చంద్ర రాజేశ్వరరావు భవన్ పార్టీ కార్యలయం ఎదుట అరుణపతకాన్ని ప్రముఖ వైద్యులు సూర్యదేవర రామమోహనరావు ఆవిష్కరించి, జెండా ఊపి ఎర్ర కవాత్‌ను ప్రారంభించారు. అనంతరము పట్టణంలోని కేఎస్‌పి రోడ్, నటరాజ్ సెంటర్, శాస్త్రి మార్కెట్ రాజీవ్ గాంధీ మార్కెట్ బి సి ఎం రోడ్ ఎమ్మార్వో ఆఫీస్ రోడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న సీపీఐ నాయకులు స్మారక స్థూపాలు వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ... కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీను, పట్టణ కార్యదర్శి అడుసుమలీ సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వ ఉదయ భాస్కర్, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, జి నగేష్, వీ పద్మజ, గుండాల నాగరాజు, దుర్గిరాల సుధాకర్, సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, ఎండ్ అస్లాం, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శీను, నరహరి నాగేశ్వరరావు, నేరెళ్ల రమేష్, నిమ్మల రాంబాబు, ఉపేంద్ర చారి, మన్నెం వెంకన్న, ముత్యాల కిరణ్, ఉప్పుశెట్టి రాకేష్, వైఎస్ గిరి, కోరే కృష్ణ, చేరాలు, బిక్కులాల్, తదితరులు పాల్గొన్నారు.

## భక్త సమ్మేళనానికి చల్లగుండ్ల రూ 25 వేల రూపాయలు విరాళం



సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 28 29 తేదిలలో సత్తుపల్లి లో జరుగుతున్న రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ 6వ భక్త సమ్మేళనానికి రూ 25000 లు .(..ఇరవై ఐదు వేలు) రూపాయలు విరాళంగా శారద రెసిడెన్సి మరియు రామకృష్ణ యోగాసమితి తరుపున శ్రీచల్లగుళ్ల అప్పారావు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ వారి చేతుల మీదుగా నిర్వాహకులకు గురువారం ఈ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, ప్రైవేట్ స్కూల్స్ భాద్యులు నాయుడు వెంకటేశ్వర రావు, పులి శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ కుమార్ మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు

చింతపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జినిఇ యాదగిరిరావు పతాకాన్ని

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామగ్రామాన పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలలనుండి కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, ఉజ్జిని అంజల్‌రావు, శేఖరాచారి, లక్ష్మయ్య, శంషాద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి



సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభావ వా ర్త

సత్తుపల్లి మండలం లోని బేతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు అత్త తాళ్లూరి సత్యవతి( చిట్టెమ్మ) ఇటీవల మృతిచెందగా స్వగ్రామమైన తుమ్మూరు లోనిఇంటికి వెళ్లి గురువారం ఆమె చిత్రపటానికి రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అదే గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బొందలపాటి శ్రీను తండ్రి బొందాలపాటి రాఘవయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, గి|దీది చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఉన్నారు... ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు....

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చింతపల్లి, డిసెంబర్26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వింజమూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మండలం, గొల్లపల్లి గ్రామానికి చందిన తోటపల్లి రాములు(39) రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. గురువారం మద్యాహ్నం గొల్లపల్లికి మోటార్‌సైకిల్‌పై వస్తుండగా, వింజమూరు సమీ పంలో రోడ్డుపై ఆగి ఉన్న కారును మోటార్‌సైకిల్ వాహనం వెనుకనుండి ఢీకొట్టడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి



కల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త

కల్లూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన పొంగులేటి రాజేందర్‌రెడ్డి - ధనలక్ష్మి ల కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలో రాబోవు వేసవికాలంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం పాల్వంచ పట్టణ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ నుండి 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ బిగించనున్నట్లు అధికారు లు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుండి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందనార్నరు. మార్కెట్ , శ్రీనివాస్ కాలనీ, టీచర్స్ కాలనీ, గాంధీనగర్, ఒడ్డుగూడెం, పేట చెరువు, శ్రీనగర్, కరక వాగు, సీతారాం పట్నం తదితర ఏరియాలలో సరఫరాలో అంత రాయం కలుగును కావున వినియోగదారులు గమనించాలని తెలిపారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న మంత్రి సీతక్క

### - రెండవ రోజు వైభవంగా పవిత్రోత్సవాలు

పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలంలోని





కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్స వాలు రెండవ రోజు గురువారం వైభవంగా జరిగాయి. అమ్మవారిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన సంప్రదాయం ప్రకారం ఈవో, వేద పండితులు, అర్చకులు, రుత్వికులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందించారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:

శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదయం 9 గంటలకు సుజాతనగర్ గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం, పాల్వంచ మండలం ప్రభాత్ నగర్, యానం బైలు నుండి జిన్నగట్ట వరకు హెచ్ ఎల్ బి పనుల శంకుస్థాపన ఉదయం 10:30 గంటలకు , పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో ఎస్టీ ఆవాసాల అనుసంధాన బిటి రోడ్లు శంకుస్థాపన ఉదయం 11:30 గంటలకు, లక్ష్మీదేవిఇపల్లి మండలం చాట కొండ గ్రామం ఆరవ బెటాలియన్ ప్రవేశ ద్వారం నుండి పెరేడ్ గ్రౌండ్స్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 12 గంటలకు, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ టెంపుల్ దగ్గర కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 1:30 గంటలకు మరియు రైల్వే స్టేషన్ నుంచి ఎదురుగడ్డ వరకు రోడ్ విస్తరణ ప్రారంభోత్సవం లో పాల్గొననున్నారు.




# ఎరుపెక్కిన భద్రగిరి

**-ఘనంగా సిపిఐ శత వసంత వేడుక**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంత ఉత్సవ వేడుక గురువారం భద్రాచలంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముందురోజే పట్టణాన్ని ఎర్రజెండాలు, తోరణాలతో అలంకరించారు. స్థానిక సిపిఐ కార్యాలయం ఆవరణం, అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన దిమ్మెల వద్ద పార్టీ జెండాలను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఎగురవేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నూరేళ్ల త్యాగాలు, పోరాటాలకు గుర్తుగా కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు కల్లూరి, రావులపల్లి మాట్లాడుతూ స్వాంతంత్ర్యానికి ముందు 1925వ సం.లో భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్లో ఆవిర్భవించిందన్నారు. సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఈ నూరేళ్ల కాలంలో ఎన్నోకష్టాలు, నష్టాలను చవిచూసిందని, ఎర్రని రక్తాన్ని చెందింది. ఎందరో ప్రాణ త్యాగాలను చేశారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎర్రజెండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందన్న వారే దేశానికి ఎర్రజెండాల అవసరం ఉందంటూ బాహాటంగా ప్రకటించడం ఆ పార్టీ పోరాటాలకు ప్రతీక అని చెప్పారు. దేశంలోని ప్రజలకు ఎర్రజెండా ఒక్కటే ప్రత్యామ్నాయం అని, కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాలకు నిరంతరం అండాగ ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న రాజకీయ నాయకుల మెడలు వంచి సమ సమాజ స్థావనకు పునరాంకితం అవుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, కొండబాబు, త్రిరమూర్తులు, మహేష్, సాయిలి గంగాధర్, శోభన్, రామారావు, వెంకన్న, శ్రీనివాస్, కిలిమి ఎల్లారెడ్డి, వేణు, రమేష్, కరుణ కుమారి, ఉమాదేవి, జ్యోతి, సుజాత, లక్ష్మీ, యామిని, రామలక్ష్మీ, రామచందర్, సురేష్, మైదిన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీముతాలమ్మ అమ్మవారి జాతర కమిటీలు ఎంపిక

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర 03.02.2025 నుంచి 11.02.2025 వరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ కమిటీ, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి అద్యక్షతన గ్రామసభ నిర్వహించి జాతర విజయవంతం చేయుటకు తాత్కాలిక ఉత్సవ కమిటీలను ఎంపిక చేశారు. వివిధ కమిటీలకు చెందిన అధ్యక్షులు, సభ్యులు తమకు ప్పగించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించి అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాతరను విజయవంతం చేయుటకు కృషి చేస్తారు. ఆహ్వాన కమిటీ అధ్యక్షుడిగా కెల్లా వేణుబాబు, ఉత్సవ కమిటీ దల్లి అప్పలరెడ్డి, ప్రచార కమిటీ బైరెడ్డి సతీష్, ఫుడ్ కమిటీ కరుకు నర్సింహారావు, కల్చరల్ కమిటీ కొత్తూరి సీతారామారావు, డప్పు వాయిద్యాల కమిటీ కర్రి రవీంద్రకుమార్, యూత్ కమిటీ నక్కా దుర్గారావు, శాంతి కమిటీ తాళ్ళపూడి నాగేశ్వరరావు, బాణాసంచా కమిటీ కెల్లా ఫణికుమార్, మహిళా కమిటీ కొత్తూరి శాంతాదేవి, పూజారుల కమిటీ గోరా సన్యాసిరెడ్డి, అమ్మవారి గరగల కమిటీ అధ్యక్షుడిగా కంద్రపు త్రినాధరెడ్డిలతో పాటు కమిటీలోని సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షులు, సభ్యులు, అమ్మవారి జాతరలో భక్తులకు వివిధ రూపాల్లో సేవలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తారని, జాతర విజయవంతానికి అహర్నిశలు కృషి చేస్తారని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి టీటీడీ దైనందిన అందించిన ధర్మాచార్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి మంత్రి దమ్మపేట పర్యటనలో నాచారం గ్రామంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిసారు. ఈ సందర్భంగా టీటీడీ 2025 క్యాలెండర్, దైనందినిని మంత్రికి అందజేశారు. దుమ్ముగూడెం మండలంలోని కొత్త నారాయణరావుపేట గ్రామంలో నూతనంగా చేపడుతున్న శ్రీసమ్మక్క సారలమ్మ, కాళికాదేవి ఆలయంల నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని, ఆలయ వన దేవత పూజారి కొర్సం సోమయ్యతో కలిసి ఒక వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. అలాగే సమ్మక్క, సారలమ్మ దేవాలయంలో జరిగే జాతరకు సంబంధించిన కరపత్రాలను మంత్రి పొంగులేటికి అందించారు. దీనికి మంత్రి స్పందిస్తూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ఏజెన్సీలోని యువత క్రీడల్లో రాణించాలి

**-క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి**

**-సంక్రాంతి క్రికెట్ పోటీలను నిర్వహించిన బీ.అశోక్‌బాబు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఏజెన్సీలోని యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు దేహధారుడ్యాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద దుమ్ముగూడెం పీహెచ్‌సీ పక్కనే ఉన్న క్రీడామైదానంలో దుమ్ముగూడెం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ... యువత చదువులు, క్రీడల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడాపోటీలు ఎంతో ఉపయోగపడతాయని టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్న దుమ్ముగూడెం క్రికెట్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. క్రీడల నిర్వహణలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాయని మేనేజ్‌మెంట్‌కు సీఐ హామీ ఇచ్చారు. అనంతరం క్రీడామైదానంలో కొంత సేపు సీఐ క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గణేష్, దుమ్ముగూడెం పీహెచ్‌సీ డాక్టర్ రుక్మాకర్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు రఘు, హరికృష్ణ, కామేష్, రాము, టోర్నమెంట్ నిర్వాహక సభ్యులు హేమంత్, చంద్రశేఖర్, పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి నాయకులు

*బూర్గం పహాడ్ ,డిసెంబర్ 26 , ప్రభాతవార్త:*



పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి , ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పై పలు కీలకమైన అంశాల పై చర్చించారు, ఐటీసీలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికలపై సూచనలు సలహాలు అందించారు .కేవలం ఎన్నికల్లోనే కాకుండా జరగబోయే వేతన ఒప్పందంలో కూడా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ వ్యాపారవేత్త సుబ్బారావుకు నివాళులు

**-సుబ్బారావు దశదిన కర్మలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కటుకూరి సుబ్బారావు అనారోగ్య కారణాలతో కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. ఆయన దశ దినకర్మలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య హాజరై సుబ్బారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అలాగే భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ సేవాదల్ నియోజకవర్గ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్, వ్యాపారవేత్త కటుకూరి ప్రభాకర్‌గుప్తాలతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# నేడు మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలి

**పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పాల్వంచ మండలంలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), పాండురంగాపురం గ్రామాల్లో పర్యటించనున్నారనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. పాల్వంచ మున్సిపాలిటీ అయ్యప్పనగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... శ్రీనన్న ఈ పర్యటనలో



ప్రభాత్ నగర్‌లో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభిస్తారన్నారు. పాండురంగాపురంలో 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారని, శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొని మంత్రి పర్యటనను జయప్రదం చేయవలసిందిగా కొత్వాల కోరారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ సామా జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, పులి సత్యనారాయణ, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, భాషాబోయిన అశోక్, బండి నాగరాజు, మాలోత్ కోటి నాయక్, బీ.మధు, ఆవుల మధు, సందు ప్రభాకర్, సోమా వెంకటరెడ్డి, నిమ్మల మోహన్‌రెడ్డి, చిట్యాల సుబ్బారెడ్డి, వాసుమల్ల వీరాస్వామి, కోడిపుంజులవాగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం

**ఆళ్లపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**
ప్రజల సమస్యలపై ప్రజా ఉద్యమాలే సిపిఐ కి ఆయుధమని మనిషిని మనిషికి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణ కోసం ఆవిర్భించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిందని నేర్పిస్తుందని భారత గడ్డపై 100 వ ఆవిర్భావ వార్షికోత్సవాలు ఘనంగా చేసుకోవడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి గొగ్గల కృష్ణయ్య జెండా ఆవిష్కరించారని అనంతరం మర్కోడు తునికిబండల రాయపాడు వెంకటాపురం పాతూరు వివిధ ప్రాంతాలలో ఘనంగా సిపిఐ అరుణ పతకాల ఎర్రజెండాలను ఎగరవేసి ఆవిష్కరణలు చేశారని వారన్నారు కార్మిక కర్షక ప్రజల కోసం భూమి భుక్తి దేశవిముక్తి కోసం ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసిన సత్తా కమ్యూనిస్టు పార్టీలదేనని అన్నారు . పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించినది పార్టీ సిపిఐదేనని ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటిష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారికి ఎందరో అమరవీరులు ప్రాణాల సైతం పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అప్పటి రజాకర్ల భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను దేశముక్కలను తరిమి కొట్టి లక్షలాది ఎకరాలు భూమిని పంచి పెట్టిన చరిత్ర సిపిఐ పార్టీ దేనని వారన్నారు. ప్రజా హక్కులకు పరిష్కారమే దేంగా ఇప్పటికి భారత గడ్డపై వందేళ్ళ చరిత్ర కలిగిన



సిపిఐ పార్టీ ఈ 100 ఏళ్ల కాలంలో ఎందరో అమరవీరులు నేలకొరిగారని మరెందరో తమ జీవితాలను త్యాగం చేశారని వారు ఆశయాలను సాధించేందుకు ఇంకా 100 ఏళ్ళు అయినా ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం ప్రజా సమస్యలపై ఎన్ని విధాలు ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చిన పోరాడుతామని వారికి అండగా ఉంటామని సిపిఐ పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు పగడయ్య కొమరం హనుమంతు మండల నాయకులు రేసు సురేందర్ ఎస్ కే రహీం గుంతోజు శివ దీకొండ మల్లేష్ ఎల్లబోయిన నవీన్ నరేష్ సమ్మయ్య రాజు కాంతారావు ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు

# విలీన సభను జయప్రదం చేయాలి; ఎస్ కే ఉమర్




**జూలూరుపాడు, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:**
సిపిఎంఎల్ న్యూడిమోక్రసీ లో జరుగు విలీన సభను జయప్రదం చేయాలంటూ జూలూరుపాడు లో గురువారం వల్లోజి రమేష్ అధ్యక్షతన పోస్టల్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్ మాట్లాడుతూ... భారతదేశంలో విప్లవ పార్టీలు ఐక్యంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు ఈ మధ్యకాలంలో సీపీ ఐ ఎం ఎల్ డెమోక్రసీ ఎస్వీఎన్ నాయకత్వంలో ఉన్న పార్టీ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ హేతేంద్రకుమార్ నాయకత్వం పార్టీ కలిసి చర్చలు కొనసాగాయి చర్చలు సఫలమైనాయి ఈనెల 28న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు పార్టీల విలీన సభ జరుగుతుంది ఈ సభకు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు కావున విలువైన సభను జయప్రదం చేయాలని కోరారు ప్రజా సమస్యల కోసం రెండు పార్టీలు కలిసి పనిచేయటానికి సిద్ధంగా ఉన్నాయి భారతదేశంలో విప్లవకరణ ఐక్యత కొనసాగింపు భాగంలో రెండు పార్టీ లా కలయిక ప్రజలకు అవసరమని భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ ముక్తి కోసం పోరాడే పార్టీలు విప్లవ పార్టీలు ఐక్యంగా నిలబడి రాజ్యానికి వ్యతిరేకంగా దోపిడీ వ్యవస్థ వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు

# న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

**ఆళ్లపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**
న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు ఈనెల 28 హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే వీలీన సభను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి మట్టు సురేష్ మెస్ గోపాల్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో వాల్ పోస్టర్లను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు బత్తిని సత్యం అధ్యక్షతన పోస్టల్ ఆవిష్కరించామని భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం విప్లవ పార్టీలు అవతరించాయని పోరాట క్రమంలో లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర విప్లవ పార్టీ లేదేనని విప్లవ ఉద్యమంలో ప్రజా పోరాటాల కోసం పదివేల మందికి తమ అమూల్యమైన ప్రాణాలను విడిచిపెట్టారని చిన్న చిన్న విభేదాలతో విడిపోయిన పార్టీలు నేడు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ విలీన సభ ఐక్యత దేశానికి మార్గదర్శకం కావాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులను అడవుల నుండి గెంటి వేయడం కోసం నూతన చట్టాలను తీసుకువస్తుందని విప్లవ పార్టీలు సీలికలు ఆవ్వడం వలన పాలకవర్గాల పార్టీలకు బలంగా మారి



ఆదివాసిచట్టాలను తుంగలో తొక్కు వేస్తూ కొత్త చట్టాలను తీసుకువస్తున్నారని వారన్నారు. కనుక 28వ తేదీన జరగబోయే సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీలు విలీనంలో కలుస్తున్నాయని కనుక ఈ సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఇల్లెందు జీఎంను కలిసిన రజాక్



**రుద్రంపూర్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:**
ఇల్లందు జీఎం ను మర్యాదపూర్వకంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్, వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మర్యాదపూర్థంగా కలవడం జరిగినది. ఎల్లందు లో కొత్తగా ఓసీ ని ఏర్పాటు చేస్తున్నందున ఆ ఓసీ కి అవసరమైన మ్యాన్ పవర్ ను ఎల్లందు ఏరియా నుండి కేజీఎం ఏరియా కు అప్ అండ్ డౌన్ చేస్తున్న పీవీకే 5 గని లో పని చేస్తున్న కార్మికులను ఎల్లందు ఓసీ కి తీసుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని జీఎం ను కోరడం జరిగినది. దీనిపై స్పందించిన జీఎం కొత్త ఓసీ కి అన్ని పర్మిషన్ లు వచ్చిన తర్వాత అవసరమైన మ్యాన్ పవర్ కోసం కార్పొరేట్ కు లెటర్ పెడతానని ఈ విషయంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జీఎం గారిని కలిసివ వారు కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఎల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సకినాల సమ్మయ్య, బూటుక రాజేశ్వర్ రావు, చిలకరాజయ్య, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, జక్కులసత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 100వ వార్షికోత్సవ వేడుకలు...

**జూలూరుపాడు, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:**





ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. సిపిఐ 100వ ఆవిర్భావ వార్నికోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉందన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ పార్టీ అని ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐ పార్టీ దన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా, సిపిఐ నాయకులు, ఎల్లంకి మధు సొసైటీ డైరెక్టర్ కల్లోజి రజిని గా ర్లపాటి వీరభద్రం, సిరిపురపు వెంకటేశ్వర్లు తూము కోటయ్య పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వ ల్ల మల్ల సామేలు, గుండే పిన్ని మధు, కొండ వీరయ్య యాస రోశయ్య, చాంద్ పాషా బడుగు వీరస్వామి చి మట ముత్తయ్య, సొబ్బన సూర్యం, కంచర్ల రాజు ఎల్లంకి శీను తాత నరసింహా రావు, పాలెపు ప్రభాకర్, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, కొట్టే శ్రీను,, సటు రామారావుబరగడ రమేష్ పసుపులేటి పవన్, బర్ల ప్రేమమ్మ ఇల్లంగి ఆంథోని, శీలం సావిత్రి, పాల్గొన్నారు

# పెనగడప గ్రామంలో పండ్ల మొక్కల పంపిణీ

రుద్రంపూర్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త: సింగరేణి సీఎండీ ఎన్.బలరాం ఆదేశానుసారం పెనగడప గ్రామంలో ఇంటింటికి పండ్ల మొక్క ను పంపిణీ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ నెల 24వ తేదీన సీఎండీ పర్యటనలో భాగంగా వారు చెప్పినట్లు ప్రతి ఇంటికి కనీసం మూడు చెట్లు నాటాలని తెలియజేశారు. ఆ ఆదేశానుసారం ఈరోజు ఈ పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లుగా జిఎం అన్నారు. అలాగే పంపిణీ చేసిన పండ్ల మొక్కను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నాటి, వాటిని పరిరక్షించాలని, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే అతి త్వరలో లైబ్రరీ సదుపాయాని కూడా గ్రామంలో ఏర్పాటు చేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓ టు జీఎం జీవీ కోటిరెడ్డి, ఫారెస్ట్రీ మేనేజర్ దేవిడ్ అభిలాష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే






ఓసి ఎం. శ్రీరమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వర రావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట. సత్యనారాయణ, మేనేజర్ జీకేఓసి ఎం. రామచంద్ర మురళి, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, సీనియర్ పిఓ ఎం. మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప మాజీ సర్పంచ్ కళావతి, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

-రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

హైలెవెల్ వంతెనకు శంకుస్థాపన

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త: సంక్రాంతి కానుకగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వికె రామవరం-సంజీవపల్లి గ్రామాల మధ్యలో పంచాయతీ రాజ్ నిధులు రూ.1.60లక్షలతో చేపట్టనున్న హైలెవెల్ వంతెన నిర్మాణ పనులను ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురామరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి నాటికి



మొదటి విడతలో 4.50లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించి పేద ప్రజలకు కానుకగా ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ కేటాయింపులో పేద ప్రజలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పార్టీలు, వర్గాలు, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతీ పేదవానికి న్యాయం చేస్తామన్నారు. కాగా మంత్రి పొంగులేటికి పలువురు పలు సమస్యలపై వినతులను అందజేశారు. వాటిని స్వయంగా పరిశీలించిన ఆయన పరిష్కరిస్తానని హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్,



జెడ్పీ సిఇఒ నాగలక్ష్మి, తహశీల్దార్ పుల్లారావు, పిఆర్ ఇఇ శ్రీనివాసరావు, ఎస్ఇ సురేష్, ఇరిగేషన్ ఎస్ఇ సురేష్, డిఇ మోతీలాల్, ఆర్‌వి భద్రు, డిసిసిబి ఉపాధ్యక్షులు తాళ్ళూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, దమ్మపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ వాసం రాణి, పేటేటి నర్సింహారావు, కారం సుధీర్, తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, పాలకుర్తి రత్న, గుంపుల రవితేజ, సాయిరాం, రవి, సురభి తదితరులు

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి సీతక్కకు కార్మికుల వినతి

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త: మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు పంచాయతీ కార్మికులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం మండల పరిధిలోని సీతాయిగూడెంలో ఓ కార్యక్రమానికి సీతక్క హాజరు కాగా వినతిపత్రాలు అందజేసి సమస్యలు వివరించారు. ఈ క్రమంలో సిఐటియు అనుబంధ పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి గంటా




శ్రీనివాసరావు, అధ్యక్షులు చిక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు చేతకాని పనులతో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులు రక్షణ కల్పించి



రూ.10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికుల జీతాలను ప్రభుత్వం పెంచాలని, జీవో నెంబర్ 51ని తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు చిటికె రామకృష్ణ, రుక్మాధరావు, గద్దల మహేష్, వెలకం రాములు, వర్సా పొట్టి, వగ్గెల ధారయ్య, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

ములకలపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. సీతాయిగూడెం గ్రామంలోని కుంజా సంతోష్ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సీతక్క క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా పలువురు మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేటేటి



నర్సింహారావు, పాలకుర్తి రత్నభూషణం, గుంపుల రవితేజ, కుంజా సురేష్, పాలకుర్తి రవి, కోండ్రు రవి, చిడిపి భాను, మరీదు నాగు, కొప్పుల రాంబాబు, మడకం శ్రీనివాస్, విశ్వనాథం పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు బయల్దేరిన క్రీడాకారులు



పాల్వంచ టౌన్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో సత్తా చాటి జిల్లా పేరు ప్రఖ్యాతులు పెంచాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో పోటీ చేసేందుకు హైదరాబాద్ వెళ్తున్న క్రీడాకారులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా




సీతారాములు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డివైఎస్ఓ పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, వై వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన నాగా సీతారాములు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై రేపటి నుండి 29 వర కు హైదరాబాద్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు ప్రాతినిధ్యం వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెల్లడించారు. క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాతినిధ్యం ఇస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూడ క్రీడాకారులకు అండగ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాకారుల తల్లితండ్రులు, వివిధ క్రీడల కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివలింగ ప్రతిష్ట వార్షికోత్సవం





రుద్రంపూర్, డిసెంబర్ 26 - ప్రభాతవార్త: మండలంలోని గౌతంపూర్ కాలనీలో ఉన్న రామాలయంలో శివలింగ ప్రతిష్ట వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం హోమం నిర్వహించారు. తరువాత పూజలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. గౌతంపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి ఈ వేడుకను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపు కుమారస్వామి, రవీందర్, రమణ, గువ్వల బాలరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో ముగిసిన మండల పూజలు

## 55 రోజుల పాటు అన్నవితరణ

మధిర డిసెంబర్ 26 ప్రభాతవార్త

మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజలు గురువారంతో ముగిశాయి. గత నెల 16 నుండి ప్రారంభమైన 17వ వార్షిక మండల పూజలు 41 రోజులపాటు విశేష పూజలతో జరిగాయి. నవంబర్ 27వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు స్వామివారి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో శబరిమలై లోని సన్నిధానంలో అయ్యప్ప స్వామికి మండల పూజల్లో జరిగే విధంగా పూజా కార్యక్రమాలను మధిర లో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో



నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నది. మండల పూజలలో ప్రతిరోజు వేకువజామునే గణపతి హోమం, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో శివేలి ప్రదర్శన, అనంతరం స్వామివారికి 18 రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించడం సాయంత్రం తిరిగి శివేలి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవాలలో పల్లి వేట, స్వామివారికి ఆరట్టు నదీ స్నానం ( చక్రస్నానం ) కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా కార్తీకమాసం ప్రారంభం నుండి మాలదారులకు నిర్వహిస్తున్న అన్నదానం 55 రోజులపాటు కొనసాగింది. మండల పూజలు చివరి రోజున ఆలయ కమిటీ నిర్వహణకులు భక్తులకు సేవ పురస్కారాలను అందజేశారు మండల పూజలలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలను కేరళ అర్చకులు శబరి దినేష్ అర్చకులు దేవంభట్ల కుమారస్వామి మధుస్వామి లచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు గురు స్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, గాంధీ, కుందా పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సమస్త జనులకు ఆరాధ్య



దైవం ఏసుప్రభువు అని క్రీస్తు పుట్టినరోజున పండగల ప్రజలు జరుపుకుంటున్నారని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి వై ఎస్ ఎన్ గార్డెన్ యందు గురువారం వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు పర్యవేక్షణలో మండల పాస్టర్ సంఘం అధ్యక్షులు ప్రేమ్ సాగర్ సెక్రటరీవిలియం కేరి,పాల్ రాజ్ లాజరస్ మోసెస్ బాల కృష్ణ ప్రసాద్ మోషే ఆధ్వర్యంలోక్రిస్టమస్ సందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు. నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మండల పాస్టర్స్ బృందం ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ మార్గంతో ప్రతిఒక్కరి మనసు జయించవచ్చని తన జీవితంద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ ప్రతిమనిషికి మేలు చేయడమే మనందరి కర్తవ్యం అన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని మనందరి జీవితాలలో వెలుగులు నింపుకుందాం అన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలను ఆశించి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కే లక్ష్మి ఆర్ ఐ జార్జి కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పెదబోయిన ఉమాశంకర్ నర్సింగ్ శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ హీరోలాల్ ధారావత్ బద్రు నాయక్ ధారావత్ వినోద్ తాజుద్దీన్ వాంకుడోత్ గోపాల్ నాయక్ మేదరి వీర ప్రతాప్ టోనీ యాకూబ్ అలీ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కోసం కృషిచేసిన సీనియర్లకు సన్మానం

బోనకల్: ప్రభాతవార్త,,

సిపిఐ అభివృద్ధికై అహర్నిశలు కృషి, త్యాగాలు చేసిన సీనియర్ నాయకులకు, అమర యోధుల కుటుంబాలకు సిపిఐ శత వసంతాలలోకి అడిగిడుతున్న సందర్భంగా సందర్భంగా ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఆవిర్భావ సభలో గురువారం సన్మానించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సీనియర్ నాయకులు పారుపల్లి రాఘవులు, కలకోట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు యంగల యేలేషు, రాయన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు వల్లెబోయిన జానయ్య, తూము సుశీలమ్మ, గోర్కి హాస్పిటల్ (ఖమ్మం)అధినేత డాక్టర్ పారుపల్లి గోర్కిలకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా





కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అనేక త్యాగాలతో నిర్మితమైనది భారత కమ్యూనిస్టు పార్టీ అని, బోనకల్ మండలంలో ప్రతి ఊరు తెలంగాణ సాయుధరైతంగా పోరాటం తోపాటు అనేక ఉద్యమాలలో కీలక భూమిక పోషించదన్నారు. అమరజీవి తూము ప్రకాశరావు బడుగు, బలహీన వర్గాలకు కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేశాడని కొనియాడారు. తూము ప్రకాశరావు సతీమణి సుశీలమ్మ, వారి కుమారుడు రోషన్ కుమార్ సిపిఐ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పారుపల్లి రాఘవులు , యంగల యేలేషు, వల్లెబోయిన జానయ్యలు సీపీఐ కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. 100 వసంతాల సందర్భంగా వారిని సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం ఫోన్ ప్రకాష్ రావు తనయురాలు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగప్రసాదరావు సతీమణి బత్తినేని నీరజకు సిపిఐ సభ్యత్వాన్ని కూనంనేని సాంబశివరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు

-సిరిగుండం గొత్తికోయ గ్రామంలో నిత్యావసర సరుకులు, సోలార్ లైట్లను అందించిన సీఐ అశోక్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ ప్రజల కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని సీఐ బి.అశోక్ బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో ఉన్న సిరిగుండం, వలస గొత్తికోయ గ్రామంలో ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు, సోలార్ విద్యుత్ దీపాలను సీఐ అశోక్‌బాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతంలో నివసించే వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ కృషి చేస్తుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలోని యువత, పిల్లలు మంచిగా చదువుకుని ఉద్యోగాలు సంపాదించి మెరుగైన జీవితం గడపాలని సీఐ ఆకాంక్షించారు. గ్రామంలోకి కొత్తవ్యక్తులు ప్రవేశిస్తే పోలీసులకు



సమాచారం అందించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎటువంటి సహాయ సహకారాలు అందిచవద్దని, ఎలాంటి సమస్య ఉన్న స్థానిక పోలీసులకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు సీఐ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, స్పెషల్ పార్టీ,సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి పోలగాని వితరణ

కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త



మండల కేంద్రమైన కారేపల్లి సాయిబాబా ఆలయంలోఅయ్యప్ప మకర జ్యోతి మాలదారులకు నిత్య అన్నదానంలో భాగంగా పోల గాని శ్రీనివాస్ మంగతాయి దంపతులు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానానికి పదివేల రూపాయలు అందజేశారు. స్వాములకు వంతు సహాయంగా అందజేస్తున్నామని దాతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పగడాల మంజుల తాడ్వాయి రాములు పిల్లి వెంకటేశ్వర్లు ఆరెల్లి రవి ముజ్జు బోల్ల రామస్వామి గురు స్వాములు బాలకృష్ణ గొడుగు శ్రీను బోల కొమరయ్య జంగా వెంకటేశ్వర్లు మేకల సతీష్ గురు అనిల్ గురుమకర జ్యోతి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చర్చలు జరపాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

సంవత్సరాల తరబడి గిరిజన విద్యారంగ అభివృద్ధి కోసం పని చేస్తూ తమ సమస్యలపై సమ్మె చేస్తున్న గిరిజన సంక్షేమ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్, సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభు త్వం చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ ముందు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సిఆర్టిలు) నిర్వహిస్తున్నసమ్మెశిబిరాన్ని సందర్శించారు. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనంతో పని చేయవలసి వస్తుందని, జీతాల చెల్లింపులు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించబడకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యా యుల మాదిరిగా సెలవులు మహిళా సిఆర్టి లకు మెటర్నరీ సెలవులు మంజూరు చేయబడక పోవడం, చనిపోయిన సిఆర్టి ల కుటుంబాలకు ఆర్థికపరంగా కారుణ్య నియామకాలపరంగా ఎటువంటి భరోసా ఇవ్వలేకపోవడం, ఇతర డిపార్ట్మెంట్ల మాదిరిగా వీరికి పని చేస్తున్న టైం స్కేలు లాంటి సమస్యలు పరిష్కరించకపోగా బెదిరించడం సరికాదన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు

బూర్గంపాడు ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు అవుతుందని మండల కార్యదర్శి ముప్వా వెంకటేష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని శాఖల్లో అరుణ పతాకం ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా మండల కార్యదర్శి ముప్వా వెంకటేష్ రావు మాట్లాడుతూ. ఈ వంద సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించింది కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( దిశ ) పార్టీ 1925 చివరలో కాన్పూర్ , ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో స్థాపించబడింది నాటి స్వతంత్ర ఉద్యమం నుంచి నేటి తెలంగాణ ఉద్యమం వరకు బ్రిటిష్ వాడితో భారతదేశానికి పూర్తి స్వాతంత్రం కోసం పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ . నాటి నైజాం నవాబులకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ విముక్తి కోసం భారత దేశ విముక్తి కోసం విరోచితంగా పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్ని శిరస్సులు నేలరాలిన భారత కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్తలే కంచుకోటలు నాయకులే ప్రజాదరణ కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ కడుపేదవాడికి అండగా కార్మిక , కర్ష క విద్యార్థి , యువజన , మహిళా , ఉద్యోగ , ఉపాధ్యాయ , రచయితలు , కళలు , కళా రంగం శాస్త్ర సాంకేతిక రంగాలు ఏర్పాటుచేసి దేశ అభివృద్ధిలో దేశ ప్రజల సంక్షేమంలో సిపిఐ పాత్ర మరువలేనిది ఈరోజు ప్రజలు అందరూ దేశంలో భరోసాగా జీవిస్తున్నారు అంటే కమ్యూనిస్టులు అందించిన ప్రజా చైతన్యం అని చెప్పక తప్పదు100 ఏళ్లుగా ఎర్రజెండాను మోస్తున్న వీరులకు వారి కుటుంబ సభ్యులకు వీరమరణం పొందిన అమరులకు కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలతో పార్టీ నీ కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టు ముద్దు బిడ్డలకు సెల్యూట్ ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావుఅలవాల సీతారామరెడ్డి మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం సిద్ధార్థ సుబ్బారెడ్డి మండల సీనియర్ నాయకులు లోకి రెడ్డి శంకర్ రెడ్డి సబ్కానాగేశ్వరావు బర్ల వెంకటేశ్వర్లు మండల మహిళా నాయకురాలు పెరుమాల పిచ్చమ్మ అఖిల భారత యువజన సమైక్య జిల్లా నాయకులు జహీర్ సిపిఐ మండల నాయకులు మేకల రాంబాబు బలరాం వెంకటేశ్వర్లు రాజు నగర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు




# క్రిస్మస్ సందర్భంగా వలస కూలీలకు వస్త్రాలు పంపిణీ

*రఘునాథపాలెం డిసెంబర్ 26 ప్రభాత వార్త*

రఘునాథపాలెం మండలం మంచుకొండ క్రీస్తు కృప ప్రార్థన మందిరము ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు చేతుల మీదుగా మహారాష్ట్ర నుంచి వచ్చిన వలస కూలీలకు క్రీస్తు పుట్టిన జన్మదిన సందర్భంగా నిరుపేదలైన వారిని గుర్తించివృద్ధులకు ,యవనస్తులకు , యవనస్తురాలకు వస్త్రాలు సుమారు 100 మందికి పంపిణీ చేయడం జరిగినది . ఈ సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకరాలు నిరీక్షణ అమ్మ మాట్లాడుతూ నశించిపోయే ఆత్మలను వెతికి రక్షించుట కొరకు మనిషి కుమారుడు ఈ లోకానికి వచ్చి మనందరి నిమిత్తము ప్రాణం పెట్టి తిరిగి లేసి మరలా వస్తానని చెప్పిన యేసయ్యను ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగినది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాతులు సుధాకర్ , మాజీ సర్పంచి చల్ల పుల్లయ్య , బలంతు లాలయ , రామారావు , అన్న పోగు నరేష్ , మంద అరవింద్ , రేబుక , కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు



# రెస్టారెంట్ ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

*ఖమ్మం డిసెంబర్ 26, ప్రభాత వార్త:*

ఖమ్మం కమాన్ బజార్ లో నూతనం గా ఏర్పాటు చేసిన శ్రీనివాస రెస్టారెంట్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గురువారం ప్రారంబించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ భవిష్యత్ లో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, సత్యనారాయణ, మురళి, బద్రీనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు ఇలాఖాలో సిఆర్పిఎఫ్ 212 అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### అమిత్ షా పిలుపుతో ఆదివాసీలకు దగ్గరైన సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్

**మావోయిస్టుల అణచివేతే కాదు ఆదివాసీల ఆరోగ్యమూ ముఖ్యమే**

భద్రాచలం, ప్రభాతవార్త

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన పిలుపుతో సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్, కోబ్రా భద్రతా బలగాలు ఆదివాసీల అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మావోయిస్టు ఇలాకాగా చెప్పబడే కిష్టారం, గొల్లపల్లి ప్రాంతంలో పొటక్ పల్లి, డబ్బమార్క సిఆర్పిఎఫ్ 212( ఎఫ్ఓబి) క్యాంపుల ద్వారా కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ అద్వర్యంలో గిరిజనుల ఆరోగ్య, విద్య, వైద్య, పరిస్థితులను మెరుగు పర్చడమే కాకుండా మావోయిస్టులను అణచివేతలోనూ ముందున్నారని మెచ్చుకుని కితాబిచ్చారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన చత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో అత్యంత మావోయిస్టు ప్రాబల్య ప్రాంతమైన డబ్బమార్క, పొటక్పల్లి, ఆమ్మెపెండ, తెల్మడుగు, వెర్మమోడ్, వీరాపూర్ తదితర గ్రామాల ఆదివాసీలకు ఆరోగ్య పరిస్థితులను పరీక్షించెందుకు సిఆర్పిఎఫ్ 212 బెటాలియన్ అధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల్లో జబ్బు బారిన పడి ఆకస్మాత్తుగా మృత్యువాత పడుతుండడంతో వారి మరణాలు తగ్గించేందుకు సిఆర్పిఎఫ్ ప్రత్యేక చొరవ చూపి అట్టి ఆదివాసి ప్రజలకు బ్లడ్ నమూనలను సేకరించి కావాల్సిన వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ఆదివాసి గిరిజనులకు బ్లడ్ షుగర్, టోటల్ కొలస్ట్రాల్, హెచ్ డి ఐ, ఎల్డీఎల్, ఎస్జివోటీ, ఎస్జిపిటీ, యూరిక్ యాసిడ్ హెమోగ్లోబిన్, న్యూట్రోఫిల్స్ లింకోసైటిస్, ప్లేట్లెట్ కౌంట్ వంటి తదితర టెస్టులకు గాను ఆదివాసీలనుండి రక్త నమూనాలను సేకరించి వారి ఆరోగ్య స్థితి గతులను కనుగొని ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



ఫ్యాషన్ ....
రాయల్ ....
డిగ్నిటీ .....
స్టేటస్ .......
అనుకొంటూ
"మత్తు "తో
"చిత్తు "అవుతూ ...
"జీవితం "...
"ఛిద్రం "చేసుకుంటూ ...
జల్సా ...
మజా ...
కిక్ .....
లక్ ....
ఆంటూ
వళ్ళు ఖిగుల్ల "...
శక్తి "గుల్ల "....
ఆరోగ్య "గుల్ల "...
పర్సు "గుల్ల "...
ప్రాణం పోతుందని తెలసీ ....
వ్యసన బానిసలై ...
బంగరు భవిష్యత్తు ఫణంపెట్టి ....
నిత్య మత్తులో జోగుతూ .....
"తల్లిదండ్రుల ఆశలు "
"తల్లక్రిందులు "చేస్తూ
"గుండెలు "పగిలేలా చేస్తూ ..
"మత్తు చిందులేస్తూ "...
స్నేహితుల "వంక "చెపుతూ
బుద్ది "మార్చుకోక "...
మానవ "జన్మ "వద్దనుకునే
బుద్ధిహీనులుగా "యువత..
మారకుంటే త్వరలో మీ మొబైల్ ...
"అవుట్ అఫ్ కవరేజీ "
"నాట్ రీచబుల్ "..
"నెట్ వర్క్ పరిధి "లో లేదు ..
"స్విచ్ ఆఫ్ "అని వస్తుంది ...
యువతా "మేల్కో "...
"మానుకో "...
"మారు "
"బ్రతుకు "......
తల్లిదండ్రులను "సంతోష పెట్టు
"... జన్మనిచ్చినందు "గర్వించు
".... నీ ప్రాణాలు "కాపాడుకో
".... మత్తు వీడరా
"యువతరమా "...
సోదరా "భవిత నిలపరా "



రచన :సురేష్ బాబు ,తోటమల్ల
(PHYSICAL SCIENCE),

# ఇందిరమ్మ ఇళ్ల కై సర్వే

*ఖమ్మం డిసెంబర్ 26, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అధికారులు సర్వే చేపట్టారు. ప్రజాపాలన సమాచార ఆధారంగా ఆధార్ కార్డు తో ఇంటింటికి సర్వే చేపట్టి ఆన్లైన్లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు.

## ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ గారితో సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 26 ప్రభాత వార్త

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవ లక్ష్మణ్ లు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణలో రెండు రోజుల పర్యటనకు గాను ఉప రాష్ట్రపతి బుధవారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ విచ్చేసిన విషయం తెలిసిందే.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సులో పాల్గొన్న తర్వాత సాయంత్రం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతివనానికి చేరుకున్నారు. ఉప రాష్ట్రపతి బుధవారం రాత్రి శాంతివనంలో బస చేశారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్ లు సన్నిహిత మిత్రుడు మరికల్ పోత సుధీర్ కుమార్ తదితర ప్రముఖులతో పాటు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతితో వారు సుమారు అరగంట పాటు సమావేశమై సమకాలీన దేశ కాల పరిస్థితుల గురించి చర్చించారు.ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తో పాటు ఆయన ధర్మపత్ని సుధేష్ ధనఖర్ కూడా ఉన్నారు.ఉప రాష్ట్రపతిని కలిసేందుకు విచ్చేసిన ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్ లకు హార్టఫుల్ నెస్ మెడిటేషన్ గ్లోబల్ హెడ్ కమలేష్ జీ పటేల్ ఆత్మీయ స్వాగతం పలికారు, ఆలింగనం చేసుకున్నారు.ఈ సమావేశంలో మరికల్ పోత సుధీర్ కుమార్,రిషబ్ కోఠారి, మధుసూదన్ రెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.అటుతర్వాత మధుసూదన్ రెడ్డి ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు, లక్ష్మణ్, సుధీర్ కుమార్ లను వెంటబెట్టుకుని శాంతివనం అభివృద్ధి,అందులో ఉన్న వివిధ విభాగాలు,నెలకొన్న సౌకర్యాలను దగ్గర ఉండి చూపించారు.






## కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష

**కమ్యూనిస్టుల త్యాగాలతో పునీతమైన తెలంగాణ**

**సి.పి.ఐ పోరాటాలు సువర్ణాక్షర లిఖితం**

**ఎర్రజెండాల ఐక్యతేదేశానికి ప్రత్యామ్నాయం**

**విచ్ఛిన్నకర శుక్తి ఆర్.ఎస్.ఎస్.తో దేశాని పొంచివున్నప్రమాదం**

**శతజయంతిసభలో కూనంనేని**

ఖమ్మం 26 డిసెంబర్:ప్రభాత వార్త

కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్షఅని యావద్దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పురోగమనం తప్పదని భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి.. ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎ99 ఏళ్ళ కమ్యూనిస్టుపార్టీ సుదీర్ఘచిరత్రలో అనేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, త్యాగలున్నాయని కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సి.పి.ఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ శతవంత సంవత్సరలోకి అడుగిడుతున్న సందర్భంగా గురువారం సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ధర్నా చౌక్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగిన ప్రదర్శన అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పార్టీ పుట్టుక నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని దాదాపు ఒకే సమయంలో సమయంలో ఆవిర్భవించిన ఆర్.ఎస్.ఎస్. దేశ విచ్ఛిన్నాన్ని కోరుకుంటే భారత కమ్యూనిస్టుపార్టీ కార్మికులు, కర్షకులు,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందన్నారు. అదే సమయంలో కాంగ్రెసపార్టీ సంపన్నవర్గాల కోసం పనిచేసిందని టాట, బిర్లా, గోయంకా, మఫత్లాల్ లాంటి పారిశ్రామిక వేత్తల కోసం కాంగ్రెస్ పనిచేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం కూడా కమ్యూనిస్టులదేనని కూనంనేని తెలిపారు.కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అనేక చట్టాలొచ్చాయని అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని సాంబశివరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలో వినుతికెక్కిన తెలంగాణా రైతాంగ సాయుధపోరాటం తెలంగాణ ప్రజల జీవన గతిని మార్చిందని ఈ పోరాటంలో అనేక వేలమంది అమరులయ్యారని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు కమ్యూనిస్టుల తాగ్యాగలతో తెలంగాణ పునీతమైందన్నారు.రావి నారాయణరెడ్డి, మఖ్దూం మెహినుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి పిలుపుతో మొదలైన సాయుధ తెలంగాణ సంగ్రామం తెలంగాణ ప్రజల జీవితాలలో వెలుగును నింపిందని భూస్వామ్య వ్యవస్థపోయి కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా భూమి పేదల పరమైందన్నారు. తెలంగాణ సాధనోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత కీలకభూమిక పోషించారన్నారు. భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, దేవూరిశేషగిరిరావు, సర్వదేవభట్ల రామానథం, మనబోతుల కుమరయ్యతో సహా వందలాది మంది ప్రజల అభ్యున్నతి కోసం త్యాగాలు చేశారని వారి త్యాగలకు వారసులుగా కమ్యూనిస్టులుగా ఉన్నందులకు మేము గర్వపడుతున్నామని సాంబశివరావు తెలిపారు. పూటకోపార్టీ మారేవారు.కమ్యూనిస్టులను విమర్శిస్తున్నారని నీతి, రీతీ లేని వారు ఇటు వంటికు విమర్శలు చేస్తుంటారని ఆయన అన్నారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని మతోన్మాద శక్తులు బరి తెగించిన వేళ దేశంలో లౌకిక వాదం ప్రమదంలో పడిందని ఆర్.ఎస్.ఎస్., బీజీపీలతో దేశంలో ప్రజాస్వామానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. వామపక్ష శక్తుల ఐక్యత ఈ దేశంలో మతోన్మాథ బూర్జువా రాజకీయపార్టీలకు ప్రత్యామ్నాయంగా మారుతుందని కూనంనేని తెలిపారు. భవిష్యత్లో కమ్యూనిస్టుల ఐక్యత విలీనానికి సి.పి.ఐ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.





## సీనియర్ కమ్యూనిస్టు నాయకులకు సన్మానం...

ఖమ్మం 26 డిసెంబర్:ప్రభాత వార్త

భారత కమ్యూనిస్టుపార్టీ శతవసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సుదీర్ఘకాలం కమ్యూనిస్టుపార్టీ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వారిని ఆవిర్భావ సందర్భంగా స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సన్మానించారు. శాసనసభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి నుంచి సి.పి.ఐ జాతీయ కార్యవర్గసభ్యుని వరకు పనిచేసిన పువ్వాడ నాగేశ్వరరావును సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు, దండి సురేష్ తదితరులు సన్మానించారు. అనేక దశాబ్దాలపాటు ఖమ్మం ప్రాంతంలో దండుగా నిలిచి అనేక నిర్భందాలను ఎదుర్కొని ప్రజా ఉద్యమంలో కొనసాగుతున్న మహ్మద్ మోలానాను, కమ్యూనిస్టుకుటుంబంలో పుట్టి తండ్రి పారుపల్లి రామయ్య వారసత్వానిపునికిపుచ్చుకొని కమ్యూనిస్టుగా కొనసాగుతూ ప్రజా వైద్యునిగా పేరొందిన డాక్టర్ పారుపల్లి గోర్కీని కూనంనేని తదితరులు సన్మానించారు. అలాగే బోజెడ్ల సూర్యారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, గడల సరస్వతి, బోడపోతుల లక్ష్మయ్య, తూము సుశీల, పుచ్చకాయల నీలమ్మ, పారుపల్లి రాఘవులు, పయ్యావుల లింగయ్యలను సి.పి.ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సన్మానించారు.సన్మానించ బడిన వారిలో గుర్రం రామయ్య, పెంపటి చిన్న కృష్ణమూర్తి, దండి నారాయణమ్మ, బానోత్ గడ్డానాయక్, నాగండ్లసూర్యనారాయణ, బానోత్ తారా చంద్, యంగల ఏలేస్, వల్లెబోయిన జానయ్య, మంగ్యానాయక్, సచ్చువిశ్వనాదం, బొమ్మిశెట్టి రామనాథం, పొన్నం వెంకయ్య, ఉప్పగండ్లసత్యం, రెడ్డి బోయిన సీతయ్య, మేకల వీరమ్మ, కప్పెర అనసూర్య, అల్లంపాపిరెడ్డి దుశ్చర్ల పిచ్చియ్య, యల్నాటి లక్ష్మయ్య. పాపినేని లక్ష్మమ్మమ్మ తదితరులను సన్మానించారు. సాయుధ తెలంగాణ పోరాటం లోను ఆతరువాత పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని వారిని సన్మానించడం ఆనందానిస్తుందని కూనంనేని తెలిపారు.కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకంపైలాన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవ్కిరించిన పువ్వా26 డిశంబర్: కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకమని, సర్వం త్యాగాల మయని సి.పి.ఐ సీనియర్ నాయకులుపువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. 99 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో కమ్యూనిస్టుపార్టీ అనేక ఆటు పోట్లను నిర్భందాలను ఎదుర్కొన్నదని ఆయన అన్నారు. 100 సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ సి.పి.ఐ పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పువ్వాడ భారీ కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ 1926 డిసెంబర్ 26న కాన్పూర్ సి.పి.ఐ ఆవిర్భవించిందని బ్రిటీష్ ప్రభుత్వం సి.పి.ఐ నాయకులపై అనేక నిర్భందాలను ప్రయోగించదని అనేక కుట్రకేసులు పెట్టిందని ఆయన తెలిపారు. మీరట్ ఫెషావర్, విశాదా కుట్రకేసులు ఇందులో భాగమేనని పువ్వాడ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల కోసం పోరాడుతున్నకమ్యూనిస్టులపై అనేక కేసులు పెట్టిందని వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు జైల్ జీవితం గడిపారని పువ్వాడ తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యామ దిక్సుచిగా పనిచేసిందని వేల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూపోరాటం సందర్భంగా అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్ల మొత్తం సి.పి.ఐ కార్యకర్తలతో నిండిపోయాయని కార్యకర్తలను జైళ్ళలో పెట్టేందుకు స్థలం లేక భూ పోరాట విషయంలో అప్పటి ప్రభుత్వం కమ్యూనిస్టులతో రాజీపడిందని పువ్వాడ పేర్కొన్నారు. సానునీటి ప్రాజెక్టుల కోసం సి.పి.ఐ పోరాడిందని ప్రజాసమస్యల పరిష్కారంలో సి.పి.ఐ ముందు వరుసలో నిలిచిందని వందో సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ఖానాపురం హవేలి కార్యదర్శి ఏనుగు గాంధీ, ఎ.ఐ.వై.ఎఫ్. జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఉపేందర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ల నిరసన

**గాంధీ విగ్రహాలకువినతి పత్రాలు అందజేసే కార్యక్రమం**

**పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ సర్పంచుల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తాజా మాజీ రఘునాధపాలెం సర్పంచుల సంఘం అధ్యక్షులు మాధవ్ శెట్టి హరి ప్రసాద్**

రఘునాధపాలెం డిసెంబర్ 27 ప్రభాత వార్త

మాజీ సర్పంచ్ ల బాధలు వర్ణాతితమని, సర్పంచులుగా గెలిచిన పాపానికి అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వాలు పట్టించుకోకుండా, పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయని రఘునాథపాలెం తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరి ప్రసాద్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీ ల ఎమ్మెల్యేలు తమ సమస్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవహేళన చేస్తూ మాట్లాడి, సర్పంచుల సమస్యను మరింత జటిలం చేసే విధంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. అందుకు నిరసనగా ఈ నెల 27 న తెలంగాణా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వాలని మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున పిలుపునిచ్చిన సందర్భంగా తేది. 27ఉదయం 11గంటలకు . రఘునాథపాలెం మండలం సర్పంచుల సంఘం ఆధ్వర్యములో సర్పంచులందరు మండల కేంద్రం అయినా రఘునాథపాలెం గ్రాములో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలియజేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# ఎందరో త్యాగాల చిహ్నామే ఎర్రజెండా

**-అన్ని వర్గాల పేదలకు అండగా పోరాటాలు**

**-అధికారం ఉన్న లేకున్న మేము పేదల పక్షాన నిలబడతాం**

**-సీపీఐ శత జయంతి వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26:*




అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు,కార్మిక వర్గానికి అండగా వారి హక్కులు, అభ్యున్నతి కోసం సీపీఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని, ఎందరో త్యాగాల చిహ్నామే ఈ ఎర్రజెండా అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం, పట్టణంలో సీపీఐ శత జయంతి సందర్భంగా జెండాలు ఎగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటైందన్నారు. అప్పటి నంచి ఇప్పటి వరకు నిరుపేదల పక్షాన వారి హక్కుల కోసం నిత్యం పోరాటాలు సాగిస్తుందన్నారు.ప్రతి కార్యకర్తపై పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అంతరాలు లేని సమాజం, సమానత్వం కోసం, దున్నేవాడికే భూమి అనే నినాదంతో సీపీఐ అనేక భూ పోరాటాలు నిర్వహించిందన్నారు. అధికారం ఉన్న లేకున్న నిరుపేదల పక్షాల నిలబడతామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ నెల 28న మణుగూరులో పినపాక నియోజకవర్గ స్థాయి జనరల్ భాడీ సమావేశాన్ని నిర్వహిచన్నుట్లు, ప్రతి ఒక్క కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు. తొలుత సీపీఐ 100వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. మండలం, పట్టణంలో 50 అనేక చోట్ల సీపీఐ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి,మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, వై.రాంగోపాల్, సర్వర్, బిక్షం, జీవీ, సీతారాములు, దశరధం, కామిశెట్టి రామారావు, ఎడారి రమేష్, లక్ష్మయ్య, సీతీష్, రాజబాబు, సత్యనారాయణ, తోట రమేష్, వెంకటేశ్వర్లు, సమ్మక్క, నిర్మల, సుజాత, సురేందర్‌రెడ్డి, తూపూడి శ్రీను, గోవింద్, ప్రసాద్, వీరమల్లు, లింగస్వామి, భీమరాజు కృష్ణ,బాబు, కోటయ్య, ప్రవీణ్, సురేందర్, వీరన్న, సుధాకర్, కోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో రక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

**- ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పీఅండ్‌పీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



పనిప్రదేశంలో రక్షణకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సింగరేణి డైరెక్టర్ (పీఅండ్‌పీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-2, పీకేఓసీ-4, మణుగూరు ఓసీలను సందర్శించి క్వారీల్లో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మణుగూరు ఏరియా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్ధిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. బొగ్గుఉత్పత్తి ప్రక్రియలో రక్షణకు తొలిప్రాధాన్యతనివ్వాలన్నారు. ఏరియా 2024-25 బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 127.6లక్షల టన్నుల నాణ్యమైన ఉత్పత్తి సాధించాలన్నారు. పనిగంటలను పూర్తిగా సద్వినియోగపరుచుకుంటూ యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించుకుంటూ బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత, బొగ్గు సరఫరాల్లో ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతిఒక్కరు అంకితభావంతో తమవంతు బాధ్యత నిర్వహిస్తూ లక్ష్యసాధన కోసం కృషిచేయాలన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, పీకేఓసీ, మణుగూరుఓసీల పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, వీరభద్రుడు, సురేష్, రమణారెడ్డి, రాజేశ్వరరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఆరుగ్యారెంటీలను అటకెక్కించారు

**- ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



ఇందిరమ్మ రాజ్యంలో ఆరుగ్యారెంటీలను అటుకెక్కించి ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని రాష్ట్రముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ప్రజాసమస్యలు అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇది ఇందిరమ్మ రాజ్యమా పోలీసు రాజ్యమా అని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయాన్నే పోలీసులు ఇంటివద్దకు వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ప్రజాస్వామ్య పాలనా అని డబ్బా కొడుతూ రాక్షసపాలన కొనసాగిస్తున్నారన్నారు. పైశాచిక ఆనందం ఎక్కువకాలం నిలవదని, అక్రమకేసులకు, పిట్టబెదిరింపులకు భయపడమని త్వరలోనే తెలంగాణ సమాజం కాంగ్రెస్‌ప్రభుత్వానికి తగినబుద్ధి చెబుతుందని ఆయన తెలిపారు.

## ఆదివాసీ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుచేయాలి

**- మణుగూరు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



మణుగూరు మున్సిపాలిటీలో ఉన్న ఆదివాసీ గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మణుగూరు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కుంకుడుచెట్లగుంపు గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ మాట్లాడుతూ.. మణుగూరు మండలంలో ఉన్న కుంకుడుచెట్ల గుంపు, గాంధీనగర్, బండారుగూడెం, కమలాపురం, అన్నారం, కొత్తకొండాపురం, కొత్తకొమ్ముగూడెం, శివలింగాపురం, చినరావిగూడెం, బాపణకుంట తదితర గ్రామాలతో 2005లో మున్సిపాలిటీగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఉపాధిహామీ పనులు లేక గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, కూలీ పనుల కోసం ఇతర గ్రామాలకు తరలివెళుతున్నారన్నారు. ఆదివాసీ గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయని, సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడన్నారు. ఆదివాసీ గ్రామాల ప్రజల ఇబ్బందులపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా ఆదివాసీ గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటుచేయాలన్నారు. మడి రమేష్, గొగ్గల కోటి, కంగాల ప్రవీణ్, రాంబాబు, పుల్లమ్మ, రాజేశ్వరి, లక్ష్మి, శ్రావణి, ధనలక్ష్మి, సుభద్ర, బాయమ్మ, సరస్వతి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టెంట్‌హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*

మణుగూరు పట్టణంలోని మార్కెట్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన స్నేహ(రవి) టెంట్‌హౌస్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివసైదులు, టెంట్‌హైస్ నిర్వాహకులు మేరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో సీపీఐ శతజయంతి ఉత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద ఏఐటీయూసీ నాయకులు జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ.. అన్నివర్గాల పేదలపక్షాన కార్మికుల హక్కుల కోసం సీపీఐ ఎన్నో పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కమ్యూనిస్టులు జాతీయ ఉద్యమాల్లో పాల్గొంటూనే మరోవైపు కార్మికులను, రైతులను సంఘటితం చేయడం జరుగుతుందన్నారు. 1925లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో బీఎస్.రాయ్ ఆధ్వర్యంలో కమ్యూనిస్టుపార్టీ ఏర్పడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్, బి.రవికుమార్, సాయిప్రకాష్‌చారి, ఆంతోటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగుల కొరత

*అశ్వాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత ఏర్పడటం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తుఫాన్ నేపథ్యంలో వాతావరణ మార్పులతో అవస్థలు పడుతున్న రైతులకు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం ఎగుమతులకు జాప్యం జరుగుతోంది. తూర్పారబట్టే యంత్రాలు సరిపడా లేక, 15 రోజుల దాకా రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఒక్కో కొనుగోలు కేంద్రంలో రెండు తూర్పార బట్టే యంత్రాలను అందుబాటులో ఉంచాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి
## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 26.

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుంటూ క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామంలో తిల్కా మాఝీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల కార్యక్రమంలో అయన పాల్గొని ఫైనల్ కు చేరుకున్న పోట్లపల్లి (పినపాక) ఆసుపాక (అశ్వారావుపేట) రెండు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. మొదటి బహుమతి గెలుపొందిన ఆసుపాక టీం సభ్యులకు 20,000 వేల రూపాయలు, రెండవ బహుమతి గెలుపొందిన రాజుపేట టీం సభ్యులకు 15,000 వేల రూపాయలు, మూడో బహుమతి గెలుపొందిన పోట్లపల్లి క్రీడాకారులకు 10,000 వేల రూపాయలు, నాలుగో బహుమతి గెలుపొందిన అమరారం క్రీడాకారులకు 5,000 వేల రూపాయలు నగదు బహుమతిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం టోర్నమెంట్ ఉద్దేశించి అయన మాట్లాడుతూ ముందుగా టోర్నమెంట్ నిర్వాహకులను అభినందించారు. క్రీడాకారులు పాల్గొన్న ప్రతి క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని సూచించారు. క్రీడల వలన యువతకు విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు, మానసిక దృఢత్వంతో కలిగి భవిష్యత్తులో మంచి క్రీకారుడిగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లమడ వద్ద రోడ్డు ప్రమాదం
## తీవ్ర గాయాలైన వ్యక్తి

సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త



సత్తుపల్లి మండలం బేతుపల్లి తాళమడ గ్రామాల మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారంతాల్లడ గ్రామ సమీపంలోని మొగల్ బిర్యానీ నడుపుతున్న హోటల్ సమీపంలో రోడ్ ఇరువైపులా లారీలు ఆపటం మూలంగా ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి వైపు నుంచి అశ్వారావుపేట వైపు వెళుతున్న వాహనదారుడు ఆగి ఉన్న లారీని ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. వ్యక్తికి తీవ్ర గాయాలు అవటం మూలంగా స్థానికులు 108 కి సమాచారం అందించగా అంబులెన్స్లో ప్రమాదాన్ని గురైన వ్యక్తిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స నిర్వహిస్తున్నారు. ప్రమాదానికి గురైన వాహనదారుడు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించినట్లు తెలిసింది. రోడ్డు పక్కనే మొగల్ బిర్యాని హోటల్ నిర్వహిస్తుండటం మూలంగా రోడ్డుకి ఇరువైపులా వాహనాలు నిలిచి ఉంటం వల్ల ఈ ప్రాంతంలో తరుచూ ప్రమాదాలు జరుగుతూ గతంలోమృత్యువాత గురవు ఉన్నారని ఈ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న ఈ మొగల్ బిర్యాని హోటల్ వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీసులు అధికారులు ఇప్పటికైనా పరిశీలించే తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## ఘనంగా సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నర్సాపురం, తూరుబాక తదితర గ్రామాల ప్రధాన కూడలిలో సీపీఐ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ... ప్రపంచ వ్యాప్తంగా సీపీఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయని, అప్పటి నుంచి నేటి వరకు సీపీఐ పార్టీ ప్రజల్లో నిలిచి ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించిందని వారు గుర్తు చేశారు. సీపీఐ పార్టీలో పనిచేసిన ఎంతోమంది మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, మండపాటి సుధాకర్‌రెడ్డి, తాటిపూడి రమేష్, బొల్లోజు వేణు, పలువురు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే కోరం..



ఇల్లందు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కను గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెను శాలువా కప్పి సత్కరించారు. పాల్వంచలోని పలు శుభకార్యాలలో పాల్గొని తిరిగి హైదరాబాదు వెళుతున్న క్రమంలో ఆమెను ఎమ్మెల్యే కనకయ్య కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, ఎండి జాఫర్, చిట్టిబాబు, జానీ, పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన స్మృతి పోస్టర్లను దగ్ధం చేసిన పోరాట వేదిక..



ఇల్లందు, డిసెంబర్ 26, ప్రభాత వార్త:

అసమానతల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జై భారత్ బీసీ పోరాట వేదిక ఆధ్వర్యంలో గురువారం జెకె కాలనీలో మన స్మృతి పోస్టర్లను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జై భారత్ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమిశెట్టి వీరన్న మాట్లాడారు. కుల, లింగ వివక్ష, అసమానతలను బలపరిచే అంశాలు ఏ గ్రంథాల్లో ఉన్న తప్పేనన్నారు. అదేవిధంగా మత గ్రంథాల్లో ఉన్న మంచి విషయాలను స్వీకరించాలన్నారు. అనంతరం వివక్షకు వ్యతిరేకంగా వివిధ మతాల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్ అలీ, పూనెం కోటయ్య, తోగర శ్రీను తదితరులున్నారు.

## ఘనంగా సీపీఐ పార్టీ 100వ ఆవిర్భావ వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికీ వంద సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా వేడుకలలో భాగంగా బూర్గంపాడు మండలంలోని సారపాక నందు ఆ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. అన్ని శాఖల్లో అరుణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ముప్వా వెంకటేష్ రావు మాట్లాడుతూ .. ఈ వంద సంవత్సరాల వ్యవధిలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందని కొనియాడారు. నేడు ప్రజలు అందరూ దేశంలో భరోసాగా జీవిస్తున్నారంటే కమ్యూనిస్టులు అందించిన ప్రజా చైతన్యం అని చెప్పక తప్పదని, 100 ఏళ్లుగా ఎర్రజెండాను మోస్తున్న వీరులకు, వారి కుటుంబ సభ్యులకు, వీరమరణం పొందిన అమరులకు, కష్టాలు కన్నీళ్లు ఎన్నో త్యాగాలతో పార్టీని కాపాడుతున్న ప్రతి కమ్యూనిస్టులకు సెల్యూట్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పాండవుల భిక్షం, సిద్దార్థ ,సుబ్బారెడ్డి ,మండల సీనియర్ నాయకులు లోకి రెడ్డి శంకర్ రెడ్డి, సబ్బా నాగేశ్వరావు, బర్ల వెంకటేశ్వర్లు, మండల మహిళా నాయకురాలు పెరుమాల పిచ్చమ్మ, అఖిల భారత యువజన సమైక్య జిల్లా నాయకులు జహీర్, సిపిఐ మండల నాయకులు మేకల రాంబాబు ,బలరాం, వెంకటేశ్వర్లు, రాజు నగర్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రామచందర్ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా ఉద్యమాలే సిపిఐ ఆయుధం, త్యాగాలతో కలిగిన చరిత్ర సిపిఐదని, మనిషిని మనిషి దోపిడీ చేయని సమసమాజ నిర్మాణం కోసం అభిరుచించిన సిపిఐ నాటి నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని సిపిఐ నేర్పిందని అన్నారు. పోరాటాల ఉద్యమాలతో ప్రజలకు కార్మిక వర్గానికి అనేక హక్కులు సౌకర్యాలు సాధించి పెట్టిందని, ఎందరో అమరవీరులు త్యాగాలు చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏజ్జు భాస్కర్, గుగులోతు శ్రీను, వాసం భద్రయ్య, ఐత శ్రీరాములు, లక్ష్మణ్, సతీష్, రవీందర్, ప్రసాద్, రామారావు, నరేందర్, నరేష్, సోనీ, విజయలక్ష్మి, బిచ్చాలి, అవంతిక, సీత తదితరులు పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

టేకులపల్లి, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి మండల అధ్యక్షులు మూడు బిచ్చా



గ్రామపంచాయతీ కార్మికులను పిలుపునిచ్చారు. గురువారం టోకెన్ సమ్మె నోటీసు ను టేకులపల్లి కార్యదర్శికి సమ్మె నోటీస్ ను అందజేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని, . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) నాయకులు జినక ప్రసాద్, బానోతు నాను, నజీమ్ పాషా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ



*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం పర్యటించారు. గోపాలపురంకు చెందిన గండమాల చందర్‌రావుకు ఇటీవల గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దు...అండగా ఉంటామన్నారు. అనంతరం పెద్దలచ్చుతండాలో అజ్మీరా మోతిలాల్ కుటుంబాన్ని, శ్రీరాంనగర్‌తండాలో భూక్యా నంద, శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ అజ్మీర విజయలక్ష్మీరాజునాయక్, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, దోమల బాలశౌరి, అజ్మీరా కుమార్, ముపాళ్ళ రాము, ఏనూటి గోపి, ఏనూటి జానీ, వినయ్‌వర్ధన్, శ్రీను, నారాయణ, రాందాస్, కిషన్, హేమ్లా, బన్నీ పాల్గొన్నారు.

## సాయినాధుని మందిరంలో అన్నదానానికి రూ.54వేలు విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపచేసి హారతి పాడారు. భద్రాచలం వాస్తవ్యులు మోతుకూరి కృష్ణ ఈశ్వరమ్మ దంపతులు కుమారుడు రవికుమార్ రూ.54 వేల విరాళాన్ని శ్రీ సాయి బాబా వారి ఆలయంలో గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి అందించారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానంలో అయ్యప్ప స్వాములు భక్తులు 1200 మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. అలాగే భద్రాచలం సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు 120 మందికి భోజనం కూడా అందజేశారు. గురువారం నిత్య హారతులతో పాటు సాయంత్రం పల్లకి సేవ ప్రసాద వినియోగం జరిగినది ఈ కార్యక్రమంలో మిగతా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఉనికి, అభివృద్ధికి కృషి చేస్తా

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 50వ వార్షికోత్సవ సందర్భంగా భద్రాచలంలో మొదటి రోజున జాతీయ సెమినార్‌ను మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అడవి అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ప్రారంభించారు. జాతీయ ఆదివాసి సంఘాల చైర్మన్ చందా లింగయ్య దొర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ... ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 1974 సంవత్సరంలో స్థాపించడం జరిగిందని, ఈ సంఘంలో నేను కూడా పనిచేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అనేక ఆదివాసి అభివృద్ధి పనులతో పాటు వారి ఉనికి కోసం నేను ఎమ్మెల్యే అయ్యేంతవరకు కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. సంఘ సభ్యులు ఈ సంఘ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్ళి, ఆదివాసులకు అండగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పాయం సత్యనారాయణ, ఈసం. సారయ్య దొర, డి.ఝాన్సీ రాణి, చౌదరి లక్ష్మణ్‌రావు, అరుణ్ కుమార్, లక్ష్మయ్య , ఉపేందర్, చిడం జంగు, మోకాళ్ళ శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వర్లు ,చీమల నర్సిరావు, అర్రెమ్. పాపారావులు ప్రసంగించారు.

## పేట వైద్యశాలను తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ రవిబాబు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ ఏరియా వైద్యశాలను డిసిహెచ్ఎస్ రవిబాబు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న మర్చురీ బిల్డింగ్ పనులను పరిశీలించిన ఆయన తగు సూచనలు చేశారు. అదే విధంగా ఇందిరా మహిళ శక్తి కాంటిన్‌ను పరిశీలించారు. స్థానిక శ్రీ లక్ష్మి తులసి పేపర్‌బోర్డు వారు సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఓపి బిల్డింగ్‌ను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన డిసిహెచ్ఎస్ పలు రికార్డులను తనిఖీ చేసి పలు అంశాలపై చర్చించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సిబ్బంది తమయొక్క పనితీరును మెరుగు పర్చుకోవాలని, వైద్యశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింట్‌డెంట్ రాధా రుక్మిణి, ఆర్ఎంఓ విజయ్ కుమార్, ఫార్మసీ సతీష్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, కృష్ణ, జిలానీ, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన అశ్వారావుపేట ఘనంగా సిపిఐ శతజయంతి వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

భారత కమ్యునిష్టు పార్టీ(సిపిఐ) శతజయంతి ఉత్సవాలు మండల కేంద్రం అశ్వారావుపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న సిపిఐ శ్రేణులతో పేటలో నిర్వహించిన ర్యాలీ ఎర్రసముద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్



సలీమ్ మాట్లాడారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకూ కమ్యునిష్టు పార్టీ శ్రేణులు వీరోచితంగా పోరాడటం జరిగిందన్నారు. కమ్యునిష్టు పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పదువులు ఉన్నా లేకున్నా ప్రతినిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపిఐ మరువలేని పోరాటాలు చేస్తూ వస్తుందన్నారు. పేద ప్రజలకు అండగా నిలబడి ఎంతో మంది పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చిన ఘనత పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. 100 ఏళ్ళుగా ఎర్రజెండా మోస్తున్న వీరులకు వారి కుటుంబాలకు, వీర మరణం పొందిన అమరులకు సెల్యూట్ అని అన్నారు. సోషలిజమే ప్రజలకు ప్రత్యామ్నాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, చిన్ని వెంకన్న, పఠాన్ జలాల్, అనిల్, అబ్బాస్, రాజు, సయ్యద్ జాకీర్, చిన్నారావు, వెంకటేశ్వరావు, శ్రావణి, సూర్యకుమారి, విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి పొంగులేటి భూమిపూజ





*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కేశప్పగూడెం-మద్దికొండ గ్రామాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూమిపూజ చేశారు. రెండు గ్రామాల మధ్య హైలెవెల్ బ్రిడ్డి నిర్మాణానికి రూ.3.65లక్షలు మంజూరి కాగా గురువారం మంత్రి పొంగులేటి చేతుల మీదుగా కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామ సహాయం రఘురామరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్‌బాబు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




*దమ్మపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ సంక్రాంతి నుండి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానంటున్న క్రమంలో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన వారికి గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస పథకం తప్ప మిగతా వాటిలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇచ్చిన హామీలను పక్కన పెట్టి డైవర్షన్ పాలిటిక్స్‌కు చేస్తూ కాలం వెళ్ళదీస్తుందన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఈనెల 30న వామపక్షాలు చేస్తున్న నిరసనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, మరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, రావుల శోభన్‌బాబు, కేశవరావు, శ్రీనివాసరావు, చెన్నకేశవులు, నానారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన టీఎన్‌టీయూసీ

*సారపాక, ప్రభాతవార్త :*

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన స్వగ్రామమైన నారాయణపురం, నందు గురువారం టీఎన్‌టీయూసీ నాయకులు, మిత్రపక్షాలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న గుర్తింపు సంఘ ఎన్నికల గురించి మంత్రితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలం టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల అధ్యక్షులు, కార్యదర్శులు, కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి, వైయస్సార్సీపి నాయకులు గాదె రామకోటి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుగ్గింపుడి శేశిరెడ్డిలు పాల్గొన్నారు.

## నేటి నుండి గేటుకారేపల్లి పోచారం రైల్వేగేటు బందు




*కారేపల్లి, డిసెంబర్ 26 ప్రభాత వార్త:*
మరమ్మత్తుల నేపథ్యంలో మండల పరిధిలోని గేటుకారేపల్లి పోచారం మార్గంలో గల రైల్వే గేటు నేటి నుంచి ఈనెల 31వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే గేటు వద్ద ట్రాకు సంబంధించిన మరమ్మతుల నేపధ్యంలో ఈనెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు పూర్తిగా మూసి వేయడం జరుగుతుందని, గ్రామస్తులు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు సాగించుకోవాలని సూచించారు.

## నూరేళ్ల సిపిఐ చరిత్ర యువతకు ఆదర్శం :దొండపాటి



*కొణిజర్ల డిసెంబర్ 26 ప్రభాత వార్త :*
భూమికోసం భుక్తి కోసం సమ సమాజ స్థాపన కోసం సాగిన సుదీర్ఘ పోరాటం లో సిపిఐ నూరేళ్ల చరిత్ర నేటి తరాలకు ఆదర్శంగా నిలిచిందని సిపిఐ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు గురువారం స్థానిక సిపిఐ కార్యాలయం ముందు సిపిఐ వ్యవస్థాపన దిన సందర్భంగా సిపిఐ కార్యాలయం ముందు ఎర్రజెండాను సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మయ్య జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగాజరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు రైతులు కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసేందుకు కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందని వారు ఆరోపించారు 1925లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ వంద సంవత్సరాలు ప్రయాణిస్తుందని వారన్నారు నేటికీ ఇల్లు లేక సాగు భూమి లేక ఉద్యోగ ఉపాధి లేక ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మారిన పరిష్కారం కాలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు ఏఐటిసి మండల కార్యదర్శి గుడ్ల శ్రీను రజాక్ పుల్లయ్య పుట్టా సత్యనారాయణ బాబు వెంకటేశ్వర్లు ఎర్ర శీను కె శీను టి రామారావు ఆది రెడ్డి భాస్కర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి...

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి గురువారం కోరారు.తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కనకయ్య పాతలింగాల గ్రామంలో ఉదయం 11గంటలకు హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ భవనంను ప్రారంభోత్సవం చేస్తారన్నారు.టేకులతండాలో ఉదయం 11:30గంటలకు సపావట్ కిషన్ (టీచర్) కూతురి వివాహ వేడుకలలో పాల్గొంటారని,కామేపల్లి మండల కేంద్రంలోని అగ్రికల్చర్ ఆఫీసు ముందు స్థలంలో మధ్యాహ్నం 12:30గంటలకు ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేస్తారని, మద్దులపల్లిలో మధ్యాహ్నం 1గంటకు కీర్తిశేషులు గుంగా బిక్షమారెడ్డి భార్య దశదిన కార్యక్రమంలో పాల్గొంటారని, ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు పడిగ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు.ఆయా కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎర్రోళ్ళ శ్రీనివాస్ అరెస్ట్ సరికాదు: మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి

*వైరా, డిసెంబర్26,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ సీనియర్‌నాయకుడు, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ అరెస్ట్ సరికాదని, అరెస్ట్‌ను తాను ఖండిస్తున్నానని, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి అన్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న శ్రీనివాస్‌పై అక్రమ కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆమె విమర్శించారు. ఎర్రోళ్ళ శ్రీనివాస్‌పై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైరా బస్టాండ్‌లో రూ.54వేల నగదు, పర్సును దొంగిలించిన గుర్తుతెలియని దుండగులు



*వైరా, డిసెంబర్26,ప్రభాతవార్త:*
వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు బస్సులో ప్రయాణించే ప్రయాణీకుల బ్యాగు నుండి రూ.54వేల నగదు, ప్రయాణికుడి పర్సును గుర్తుతెలియని దుండగులు దొంగిలించిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొణిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అడపా రంగనాయకులు సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్లే టిఎస్04యుడి1447 బస్సు నెంబర్ బస్సులో కొణిజర్ల వెళుతుండగా దొంగతనానికి పాల్పడ్డారు. వైరా బస్టాండ్‌లో బస్సు ఆగిన తర్వాత ప్రయాణీకులు ఎక్కి దిగే క్రమంలో రంగనాయకులు బ్యాగులోనుంచి రూ.54వేలు నగదును దొంగలించారు. అదేవిధంగా మరో వ్యక్తి పర్సు దొంగిలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలం వద్దకు చేరుకొని బస్సులో కొణిజర్ల వరకు ప్రయాణించి ప్రతి ప్రయాణికుడ్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

## మాకు న్యాయం చేయండి!

*కారేపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త.*
మా ఇంటి స్థలంతో పాటు భూమికి సంబంధించి నెలకొన్న సమస్యపై మాకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సారు మా గోడు ఆలకించరు అని పోలంపల్లి గ్రామానికి చెందిన బాధితురాలు మోకాళ్ళ సమ్మక్క పలువురు మహిళలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను వేడుకున్నారు. మండల కేంద్రమైన కారేపల్లి వై ఎస్ ఎన్ గార్డెన్ కు విచ్చేసిన ఎమ్మెల్యేను బాధితురాలు కలిసి విజ్ఞాపన పత్రం అందజేయగా



ఈ విషయమై సంబంధిత రెవిన్యూ అధికారులు డిటి లక్ష్మి ఆర్ ఐ జార్జిలతో మాట్లాడి బాధితురాలి భూమి నిర్ధారణ చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు కాగా గ్రామ పెద్దమనుషుల సమక్షంలో భూమికి సంబంధించి సమస్యపై మాట్లాడిన క్రమంలో సదరు పెద్ద మనుషుల పై పోలీస్ కేసులు నమోదు చేస్తున్నారని ఎమ్మెల్యే ఎదుట బాధితురాలు వాపోయారు. మా భూమి కి సంబంధించి ఫిర్యాదు చేస్తే పక్కన పెడుతున్నారని. ప్రత్యర్థి ఏ పిటిషన్ ఇచ్చిన మాపైనే కేసు నమోదు చేస్తున్నారని బాధితురాలు ఎమ్మెల్యేకు తెలిపారు . దీంతో సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఈసారి పోలీసులు కాల్ చేస్తే నాకు సమాచారం ఇవ్వమని బాధితురాలికి భరోసా కల్పించారు. బాధితురాలు ఇంటి స్థలాన్ని ఆమెకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరాలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి రంగా వర్ధంతి



*వైరా, డిసెంబర్26,ప్రభాతవార్త:*
వైరాలో వంగవీటి మోహన్‌రంగా 36వ వర్ధంతి సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పాత వాణి స్కూల్ నందు వంగవీటి మోహన్‌రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వంగవీటి మోహన్‌రంగా ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ వైస్ చైరనమన్ ముళ్ళపాటి సీతారాములు, రేచర్ల సత్యం, మాదినేని రాము, రేచర్ల సత్యం, మాదినేని రాము, రేచర్ల సత్యం, కట్ల శ్రీకాంత్, రేచర్ల నాగేశ్వరరావు, గుతానత నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, ఆది శ్రీకాంత్, ముదిగొండ మహేష్, దేవబత్తిని సీతారాములు, కంభంపాటి సత్యనారాయణ, కట్టా రామకృష్ణ, రేచర్ల నాగరాజు, రేచర్ల సైదులు, అప్పారావు, రేచర్ల విశ్వనాథం, పెద్దిరెడ్డి హరిబాబు, తంద్రా అవినాష్, రేచర్ల పుల్లయ్య, మాదినేని హరి, కట్ల సురేష్, నాగరాజు, కట్ల అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

*వైరా, డిసెంబర్26,ప్రభాతవార్త:*




వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నివాసం ఉంటున్న కేశా ఉపేందర్‌రావు ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో హైదరాబాద్ నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు అంగీకరించిన కుమారులు సందీప్ పునీత్ అభినందించారు. జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నేత్రదానం చేయాలని ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అంధులకు కంటిచూపు ప్రసాదిస్తుందని, మరణానంతరం 6 నుండి 8 గంటల్లోగా నేత్రదానం చేయాలని, నేత్రదానం అనగా నల్లటి కనుగుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయడం మాత్రమే అన్నారు. కనుగుడ్డును పూర్తిగా తీయరని తెలిపారు. నేత్రనిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, సభ్యులు మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, రంగా సత్యనారాయణ, తాటికొండ రాము, కాటేపల్లి రామకృష్ణ, అప్తాలమిక్ అసిస్టెంట్ ప్రవీణ్‌నాయక్ తదితరులుపాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి భూమి పూజ

పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త
మండల పరిధిలోని పెనుబల్లి గ్రామంలో అంతర్గత రోడ్లకు మంజూరైన సీసీ రోడ్ల పనులకు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. పెనుబల్లి గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరైన రూ. 29 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో



కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని 109 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు కోటి పది లక్షల రెండువేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు విలువైన చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సారథ్యంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని పేద ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు మేము వేసే ప్రతి అడుగు ఆ విధంగానే ఉంటుందని అన్నారు. దానిలో భాగంగానే అనేక రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకువచ్చామని, భవిష్యత్తులో ధరణిలో ఉన్న సమస్యలన్నింటికి పరిష్కారం దిశగా భూమాతను తీసుకువచ్చామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, ఆరు గ్యారంటీలలో మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలుచేస్తామన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రభాగాన నిలపడమే తన లక్ష్యం అని, మేము వేసే ప్రతి అడుగు ఆ దిశగానే ఉంటుందన్నారు. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాపాలన వచ్చిన తరువాత రెండు లక్షల ఋణమాఫీలో రైతాంగానికి ఎంతో మేలు చేశామని, భవిష్యత్తులో రైతు భరోసా ద్వారా రైతాంగాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మండల నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్



చౌదరి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, భుక్యా కృష్ణవేణి, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, బొర్రా వెంకట కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాసరెడ్డి, చీకటి రామారావు, వంది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సిపిఐ 100 వసంతాల వేడుక



వేంసూర్,డిసెంబర్ 26 ప్రభాతవార్త.
సిపిఐ 100 వసంతాలు ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన బహిరంగ సభకు,వేంసూరు మండలం నుండి సిపిఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి,రామలక్ష్మిల ఆధ్వర్యంలో సుమారు 150 మంది తరలి వెళ్లారు. ఖమ్మం పాత కలెక్టర్ కార్యాలయం నుండి ప్రదర్శనగా భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ సభకు హాజరైన వారికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె రంజాన్ బి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్, వేంసూర్ మండల నాయకులు లాల్ మహమ్మద్, రామలక్ష్మి, వెంకటేశ్వరరావు, వెంకటమ్మ, శ్రీను, అంజమ్మ వెంకటేశ్వరరావు, సీతమ్మ,సత్యనారాయణ,చెన్నారావు,సుబ్బారావు సరోజిని పాల్గొన్నారు.

## దాసరి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి



సత్తుపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త
సత్తుపల్లి పట్టణం లోని కృషి బైపాస్ రోడ్డుకు చెందిన దాసరి ఫణి కుమార్ రెడ్డి(టీచర్) ఇటీవల మరణించగా గురువారం స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గిడిదీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోటా సుజల రాణి,కౌన్సిలర్లు పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా,దూదిపాల రాంబాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు....

## తోట వారి విందుకు హాజరైన మంత్రి పొంగులేటి



సత్తుపల్లి డిసెంబరు 26 ప్రభాత వా ర్త
సత్తుపల్లి పట్టణం లోనితోట రమేష్ కుమారుడు ఇటీవల వివాహం జరగగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన తినేటి విందుకు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ,గిడిదీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గురువారం హాజరైయ్యారు.. వారు ఏర్పాటు చేసిన తేనీటి విందు నీ వారు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను శాలువా తో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోటా సుజలా రాణి,కౌన్సిలర్లు పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన సండ్ర

పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండల పరిధిలోని లంకాసాగర్‌కు చెందిన నర్రెడ్ల రఘుపతిరెడ్డికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయంతో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితులు రఘుపతిరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లంకాసాగర్ మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పరిగడపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



కల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త
కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి చెందిన వేము అంబేద్కర్ - వనజల కుమార్తెల ఓణీల వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 కోట్లతో నిర్మించే బీటీ రోడ్‌కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త
రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం రాత్రి అంబేద్కర్ నగర్ సమీపంలో పినపాక నుండి అంబేద్కర్ నగర్‌కు వెళ్ళే రోడ్డుకు పొంగులేటి, ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విజ్ఞప్తులు కూడా స్వీకరించారు. అనంతరం రాయల రాము పొంగులేటిని సన్మానించారు. ఈ



కార్యక్రమంలో చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఆర్జిఓ రాజేంద్ర గౌడ్, ఇంఛార్జి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, వైరా ఏసిపి ఎం.ఏ. రెహమాన్, ఎస్సై బి. కొండలరావు, కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహా రావు, గుర్రం శ్రీను, దిరిశాల నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

# ప్రజలకు కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉంది

-మండల సిపిఐ పార్టీ కార్యదర్శి

కర్నాటి భానుప్రసాదు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):*

ప్రజలకు రక్షణ కరువైన ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు కమ్యూనిస్టుల పార్టీల అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు వెల్లడించారు. సామాన్యుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను ప్రజలు బలపర్చాలని ఆయన చెప్పారు. సిపిఐ పార్టీ శతవసంతాలను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్యనగర్ నందు మండల సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మారిశెట్టివెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ నూతన జండా దిమ్మెను ఆయన ఆవిష్కరించి అరుణ



పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భం గా కర్నాటి భానుప్రసాదు మాట్లాడుతూ ప్రజల కొరకు సర్వస్వం ఒడ్డి పోరాడిన వేలాది మంది త్యాగధనులకు కాణాచి కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి భవిష్యత్ లో పురోగమనమే తప్ప తిరోగమనమే లేదని ఆయన చెప్పారు. అనంతరం స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ వద్ద పార్టీ మండల నాయకుడు కాశబోయిన అయోధ్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సిపిఐ కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళినిరాణి, మేకల పుల్లయ్య, రాయల మాధవరావు, పోలంపల్లి నారాయణ, పాలపాటి అశోక్, మండల నాయకులు చెన్నబోయిన మల్లయ్య, చావా గణపతి, నంబూరి నారాయణ, ముత్యాల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, మాళోత్ అయోధ్య, వల్లాల కృష్ణ, గౌరీశంకర్, మహేశ్వర అప్పారావు, దాసరి స్వామినాధం, మారిశెట్టి విజయదుర్గ, రాజేశ్వరి, మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గండారపు రామారావు, కొల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఏబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా నున్నా పూజిత్

*నేలకొండపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):*



ఏబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా మూటాపురం గ్రామంకు చెందిన నున్నా పూజిత్ ఎన్నికైనారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన ఏబివిపి రాష్ట్ర మహాసభలలో ఏబివిపి రాష్ట్ర కమిటి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో హైదరాబాద్ జేఎన్‌టియులో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న నున్నా పూజిత్ ఏబివిపి రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా ఎంపికైనారు. గతంలో విద్యార్థుల సమస్యల పై అనేక ఉద్యమాలు, పోరాటాలు నున్నా పూజిత్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై నున్నా పూజిత్ పోరాటాలు జరిపారు. ఈ సందర్భంగా నున్నా పూజిత్ మాట్లాడుతూ దేశం పట్ల, సమాజం పట్ల విద్యార్థులు జాతీయ భావం, అంకితభావంతో ఉండాలని ఆయన చెప్పారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

## పాలేరు డివిజన్ ప్లీనం జయప్రదం చేయండి

*కూసుమంచి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త) :*

సీపీఎం పాలేరు డివిజన్ ప్లీనం ఈ నెల 29న పార్టీ జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో నిర్వహించనున్నట్లు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో జరిగిన మండలకమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 29న ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, మండలంనుంచి పెద్దసంఖ్యలో శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ డివిజన్, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ముఖ్యులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రెండులక్షల రుణమాఫీ అమలు వైఫల్యంపై ప్రధాన చర్చ జరగనుందని తెలిపారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, గన్యనాయక్, వెంకటేశ్వరరావు, విజయ, మండల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, శ్రీను, వెంగళరావు, నరసింహారావు, ఉపేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామారావు మృతిపట్ల సీపీఎం నివాళి

*కూసుమంచి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాడికొండ



రామారావు బుధవారం విద్యుత్ షాక్‌తో మరణించిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న సీపీఎం మండల నాయకులు గురువారం రామారావు స్వగృహం ముత్యాలగూడెంలో భౌతికకాయం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు మరణం తీరని లోటని అన్నారు. రామారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, బషీరుద్దీన్, డివిజన్ నాయకులు గంగాధర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, మండల నాయకులు చిట్టూరి వెంకటేశ్వర్లు, బంధుమిత్రులు ఉన్నారు.

## గుండ్రపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం

*చండూరు రూరల్,డిసెంబర్26,(ప్రభాతవార్త):*

మండలంలో గుండ్రపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సు రావడంతో గురువారం గ్రామపార్టీ నాయకులు,గ్రామస్తులు ప్రత్యేకంగా పూజా నిర్వహించారు.బస్సు తమ గ్రామానికి రావడంతో సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.ఈ కార్యక్రమంలో భూతరాజు,ఆంజనేయులు, తీగల సుభాష్, కురుపాటి గణేష్,కాసాల పాండు రంగారెడ్డి,భూతరాజు యాదయ్య,కురుపాటి శ్రీను,ఎలువర్తి శీను,కట్కూరి రంగారెడ్డి,వందనపు నరేందర్,తిరుమణి శ్రీనివాస్,తీగల చంద్రశేఖర్,ఎలవర్తి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో పక్షపాతం వీడాలి

*కూసుమంచి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలలో అధికారపార్టీ నాయకులు పక్షపాతం వీడాలని బీజేపీ జిల్లానాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కూసుమంచిలో మాట్లాడుతూ పేదలు నివసిస్తున్న ఆవాసాలవైపు రహదారుల నిర్మాణం చేపట్టకుండా, తమకు అనుకూలమైన వ్యక్తులు, తమ చెప్పుచేతలలో ఉండే సమూహాల వైపు సీసీ రోడ్లనిర్మాణము చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇదంతా ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీనాయకులు కావాలనే అవసరం ఉన్నచోట రోడ్లు వేయకుండా వివక్ష చూపుతున్నారని దుయ్యబట్టారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వికలాంగుల సహాయకేంద్రం, గ్రంథాలయం తదితర ప్రభుత్వ భవనాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, ఈ రోడ్డు తమ నోటీస్‌లోనే లేకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం సముదాయాలలో ప్రజలు మట్టిరోడ్లతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తమ పార్టీ ఆధ్వర్యంలో వర్షాకాలంలో మోకాలులోతు నీటిలో జీవనంచేస్తున్న తీరుపై అధికారులను నిలదీస్తే అప్పటికప్పుడు మట్టితోలి అవకాశం వస్తే సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు. ఇదంతా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి గానీ, క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్‌ల నోటీస్‌లో కానీ స్థానిక నాయకులు పెట్టకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా మంత్రి మండలకేంద్రంపై ప్రత్యేక శ్రద్ధచూపి గ్రంథాలయం రోడ్డు, డబుల్ బెడ్‌రూంల సముదాయాలలో సీసీ రహదారులు నిర్మించకుంటే బీజేపీ, డబుల్‌బెడ్‌రూం నివాసుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## మల్లిగూడెం రోడ్డుపై రాస్తారోకో

*కామేపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):*

ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారిలో కామేపల్లి మండలం పాతలింగాల క్రాస్ రోడ్డు నుండి మల్లిగూడెం గ్రామం వరకు ధ్వంసమైన ఆర్అండ్‌బి రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేసి ప్రజలు,ప్రయాణికుల నిండు ప్రాణాలను కాపాడాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్వీ రాకేష్ ప్రభుత్వాన్ని,ఆర్అండ్‌బి అధికారులను డిమాండ్ చేశారు.రహదారికి మరమ్మత్తులు చేయాలని మాస్ లైన్ ఆధ్వర్యంలో గుంతలమయమైన మల్లిగూడెం రోడ్డుపై గురువారం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.... ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలంలో ఉన్న పండితాపురం నుండి లింగాల మల్లిగూడెం, తాళ్ళగూడెం, కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణం నరకంగా మారతోందన్నారు.నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు.రహదారి గుంతల మయం కావడంతో ప్రతిరోజు నడిచే బస్సులు,లారీలు, ఆటోలు మోరాయిస్తూ మెకానిక్‌ల చుట్టూ తిగరాల్సి వస్తోందన్నారు.ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.పాతలింగాల క్రాస్ రోడ్డు నుంచి మల్లిగూడెం గ్రామం ఊరు బయట వరకు మొత్తం ధ్వంసమై రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా కనీసం తట్టెడు మట్టిపోసి బాగుచేసింది లేదన్నారు.రోడ్డుకు మరమ్మత్తులు చేయని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ రాస్తారోకోకార్యక్రమంలో మాస్‌లైన్ మండల నాయకులు చల్ల రాజు, స్థానికులు రాయల వెంకన్న, రాయల నాగేశ్వరరావు, యజ్ఞేష్, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం బ్రహ్మయ్య



*నేలకొండపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పలు వివాహ మహోత్సవ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధ,గురువారాలలో కోదాడ పట్టణం నందు జరిగిన మూటాపురం గ్రామంకు చెందిన పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ళ కృష్ణారావు, మాలతి దంపతుల ఏకైక కుమార్తె వివాహ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులు సాయిశ్రీ,సందీప్‌లను ఆశీర్వదించారు. అలాగే, ఖమ్మం కొలిపాక ఫంక్షన్‌హాల్ నందు జరిగిన ముజ్జుగూడెం గ్రామంకు చెందిన కీసర శ్రీను,లలిత దంపతుల కుమారుడు వివాహ వేడుకలకు ఆయన హాజరై నూతన వధూవరులు ఉదయ్‌కుమార్,దేవిశ్యామలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు కొత్తపల్లి కృష్ణారావుకు ఆహ్వానం

*కామేపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):*

ఈ నెల 28,29 తేదీలలో విజయవాడ కొత్తపేట లోని కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న 6వ,ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఖమ్మం పట్టణం నుండి కవి, మిమిక్రీ కళాకారుడు, గాయకుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు ప్రతినిధిగా మహాసభల నిర్వాహకులు డా॥ జీవీ పూర్ణచందు, డా॥ గుత్తికొండ సుబ్బారావుల నుండి ఆహ్వానం అందుకొన్నారు.మహాకవి దాశరధి కృష్ణమాచార్య 3వ సాహితీ వేదికపై యువ కవి సమ్మేళనం నిర్వహించడం, సాహిత్య గోష్ఠుల్లో పాల్గొని తన కవితా గానాన్ని వినిపించనున్నారు.ఈ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తపల్లి కృష్ణారావు వరుసగా 4వ సారి ఆహ్వానం అందుకోవడం విశేషం.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 ఎచ్‌పిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొత్తపల్లి కృష్ణారావును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, సిహెచ్‌ఓ సుధారాణి, సూపర్‌వైజర్ రాధాకృష్ణ, ఫార్మాసిస్ట్ సిరాజ్, స్టాఫ్ నర్స్ పుష్పలత అభినందించారు.

# నూరేళ్లుగా జనం గుండెల్లో సీపీఐది మహోన్నత స్థానం







**- కార్మిక, కర్షక, బలహీన వర్గాలకు ఎర్రజెండానే అండ**

**- ఆధునిక భారతదేశ నిర్మాణంలో సీపీఐ కీలకపాత్ర**

**- దోపిడీ లేని సమాజ నిర్మాణమే సీపీఐ అంతిమ లక్ష్యం**

**- దేశ భవితకు కమ్యూనిజమే మార్గం**

**- ప్రరజా ఉద్యమాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానే**

**- సీపీఐ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**- జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన.. ఎరుపెక్కిన కొత్తగూడెం**

**కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:** బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, నూరేళ్ళ పార్టీగా జనం గుండెల్లో సిపిఐ మహున్నత స్తానం సంపాదించుకుంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోగురువారం భారీ ప్రదర్శన నిర్వనించారు. కూలీలైన్ సూర్యోదయ పాఠశాల సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఎంజి రోడ్డు, రైల్వే స్టేషన్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా పోస్టాఫీసు సెంటరుకు చేరుకుంది. ప్రదర్శన అగ్రభాగాన రెడ్ షర్ట్ వాలంటీర్లు వంద జెండాలతో కవాతు నిర్వహించారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తల్లో ఎర్ర జెండాలతో ప్రదర్శనలో పాల్గొనడంతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. పోస్టాఫీసు సెంటరులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సిపిఐని మొగ్గలోనే తుంచివేయాలని అనేక కుట్రలు పన్నినా ప్రజాబలంతో కుట్రలను ఎదురించి నాటి నుంచి నేటివరకు అజేయంగా నిలిచిందని అన్నారు. స్వాతంత్రం అనంతరం ఆధునిక భారత దేశ నిర్మాణంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కూడు, నీడ లేని పేదల అభ్యున్నతికి, కార్మికులు, కర్షకుల హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణకోసం, బాలాజీనా వర్గాల సంక్షేమంకోసం అనేక ఉద్యమాలు నిర్మించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో కులపీడన మతోన్మాదం, ఆర్థిక దోపిడీ విస్తృతంగా కొనసాగుతోందని, కార్పొరేట్లకు దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్న తరుణంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూఉద్యమాలకు ఊపిరి పోస్తూ దోపిడి లేని సమాజ నిర్మాణంకోసం నిరంతరం సిపిఐ పోరాడుతోందన్నారు. ప్రజా పోరాటాలకు ఊపిరి పోసేది ఎర్ర జెండానేనని, నాటి స్వతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ విలీనంకోసం, స్వేచ్ఛాయుత తెలంగాణ కోసం, కార్మిక, కర్షక, పేదవర్గాల సంక్షేమంకోసం జరిగిన అనేక పోరాటాల్లో సిపిఐ అగ్రభాగాన నిలిచిందన్నారు. వందేళ్లుగా సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలు భావితరాలకు స్ఫూర్తి అని, మరో వందేళ్లైనా సిపిఐ ప్రజలపక్షం వీడబోమన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లా వ్యాపితంగా 28 కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి ఉత్సావాలను ప్రారంభించడం జరిగిందని, 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, ఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, గెడ్డాడు నగేష్, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, రత్నకుమారి, ధనలక్ష్మి, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, నేరెళ్ల శ్రీనివాస్, సత్యనారాయణాచారి, దుర్గ, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి సీఎం కప్

**రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం**

**జనవరి 2 వరకు జరగనున్న పోటీలు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ**

**ఖమ్మం, డిసెంబర్ 26, ప్రభాత వార్త:** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో..మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో..పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నాం. ఖమ్మం జిల్లా నుండి 24 క్రీడాంశాల్లో 422 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొంది, పాల్గొననున్నారు. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప్ పోటీలో మరో ప్రత్యేకత. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

**-మావోయిస్టు నేత ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా. బీ. ఆర్. అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. అమిత్‌షాను అరెస్టు చేసి అట్రాసిటీ, దేశ ద్రోహం కేసులు పెట్టి జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులు, దళితులు, మత మైనార్టీలు, మహిళలు, బడుగు బలహీన వర్గాలందరూ కలిసి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి అరెస్టు చేసేంత వరకు పోరాటాలను ఉధృతం చేయాలని ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.



## రెవెన్యూ అవకతవకలపై మంత్రి ప్రత్యేక దృష్టి

**ఆకస్మిక తనిఖీతో అధికారులు షాక్**

**గైర్హాజర్ అధికారులపై ఆగ్రహించిన మంత్రి**

దమ్మపేట రూరల్, డిశంబర్ 26, ప్రభాతవార్త



ఆయన కు కోపం వచ్చింది. దానికి తోడుగా ఫిర్యాధులు అందాయి. దీంతో ఆకస్మికంగా మండలంలోని రెవిన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డుల అవకతవకలపై ఆరా తీస్తుంటే అధికారులకు ముచ్చెమటలు పట్టాయి. మంత్రి వస్తున్నరనే సమాచారంతో సెలవులపై వెళ్ళిన పలువురి పై రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహించారు. ఈ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నత శాఖాధికారులను ఆదేశించారు. గురువారం పలు అభివృద్ది కార్యక్రమాలలో పాల్గొన్న రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలు ఫిర్యాధులు అందిన నేపధ్యంలో ప్రక్కనే ఉన్న రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా కనిఖీ చేశారు. కార్యాలయంలోకి వస్తున్నట్లు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా నేరుగా తన కారును లోనికి తీసుకువెళ్ళారు. వెంటనే కార్యాలయంలోకి మరెవరూ రాకుండా గేట్లు మూయించారు. తనంనతట తానుగానే తహాశీల్దార్ , రికార్డు రూమ్ లను పరిశీలించారు. రికార్డులను బీరువాలనుండి నేరుగా తానే తీసుకొని అనుమానం వచ్చిన వారికి , ఇటీవల రిజిస్ట్రేషన్ లు ఐన వారికి నేరుగా ఫోన్ కాల్స్ చేసి వివరాలను సేకరించారు. ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన అవకతవకలపై పలు విధాలుగా అరా తీశారు. తప్పుడు మార్గంలో పేద రైతులనుండి వ్యవసాయ భూములకు ధర్జాగా పట్టాలు పొందిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్దంగా జరిగిన రిజిస్ట్రేషన్లపై నేరుగా బాధితులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. తాను పర్యటనలో ఉన్నాని తెలిసి విధులకు హాజరుకాని వారి పై అధికారికంగా చర్యలు తీసుకోవాలని పై అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులకు షాక్ వచ్చినట్లుగా అయ్యింది. ఏదైనా పెద్ద మొత్తంలోనే అవినీతి కార్యకలాపాలు ఏమైనా జరిగాయా.... ?లేక అధికార దుర్వినియోగం జరిగిందా...? అనే అనుమానాలు పలువురిలో ఆసక్తికర చర్చలకు దారితీశాయి. ఎన్నడూ లేని విధంగా గతంలో చేసిన మంత్రులు సైతం కార్యాలయాలను తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేనందున ఈ విధమైన చర్చలకు అవకాశం చేకూరినట్లు పలువురు భావిస్తున్నారు. అంతేగాక దమ్మపేట పట్టణానికి చెందిన పలువురు ప్రైవేట్ వ్యక్తులు గతంలో ఫోర్జరీ సంతకాలు చేయించి నేరుగా తహాశీల్దార్ పేర్లతో నకిలీ పట్టా పాస్‌బుక్‌లు పొందినవారిపై ప్రత్యేకంగా ఆరా తీస్తున్నారని , వారికి మరలా ఏవిధంగా నూతన తెలంగాణ పట్టాదారు పాస్‌బుక్‌లు అందాయనే విషయంపై కూడా చర్చలు చేశారు. ఈ విషయంలో గతంలో ఇక్కడ చేసిన అధికారుల నుండి ,నాటి ఉన్నత స్థాయి అధికారుల వరకు వేటు పడే అవకాశాలు ఉన్నట్లు పలువురు సీనియర్ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా రెవిన్యూ మంత్రి పొంగులేటి హయాంలో రెవిన్యూ వ్యవస్థ కొంతమేరకు ప్రక్షాళను చేయడం అనేది అక్షరసత్యంగా పరిస్థితులు గోచరిస్తున్నాయి. కార్యక్రమంలో మంత్రి వెంట ఖమ్మం ఎంపి రఘురాం రెడ్డి, స్థానిక ఎంఎల్ఏ జారే అధినారాయణ, నీటిపారుదల సంస్థల చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ముఖ్యులు పాల్గొన్నారు.